జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 4 సంచిక 153 హైదరాబాద్, మార్చి 22 సోమవారం 2021 8 పేజీలు వెల : 5.00

## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు తీపి కబురు..!

### పీఆర్సీ అనౌన్స్‌మెంట్‌కు ఈసీ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్,మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో ఉద్యోగుల ఎదురుచూపులు ఫలించబోతున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి గుడ్‌న్యూస్ అందింది. పీఆర్సీ ప్రకటనకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. నాగార్జున సాగర్ ఉప ఎన్నిక నేపథ్యంలో పీఆర్సీ ప్రకటనపై అనుమతి కోరింది తెలంగాణ ఆర్థిక శాఖ. దానిపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఢిల్లీ నుంచి పర్మిషన్ వచ్చింది. అయితే, ఎన్నికల్లో ఈ అంశంపై లబ్ది పొందే ప్రయత్నాలు మాత్రం చేయొద్దని సూచించింది. దీంతో ప్రభుత్వోద్యోగులకు బంపరాఫర్ తగిలేందుకు ఎంతో సమయం పట్టదన్నమాట.కాగా, గురువారం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. రెండు మూడు రోజుల్లో ఉద్యోగుల సమస్యలపై ప్రకటన చేస్తా.. అని కేసీఆర్ చేసిన ప్రకటనపై ఉద్యోగుల్లో ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. రేపు జరిగే అసెంబ్లీ సమావేశంలో కేసీఆర్ ఉద్యోగుల అన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తారా లేదా పీఆర్సీ పై మాత్రమే ప్రకటన చేస్తారా అనేది సర్కారీ వేతన జీవుల్లో సస్పెన్స్ గా మారింది. ఎమ్మెల్సీ ఫలితాలు టీఆర్ఎస్ కు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో పీఆర్సీ తో పాటు ఉద్యోగుల వయోపరిమితి పెంపు, మరో 50వేల ఉద్యోగాల భర్తీపై కూడా ప్రకటన చేస్తారని ఉద్యోగ సంఘాల నేతల్లో చర్చ జరుగుతోంది.

## టీకాకు పెరుగుతున్న డిమాండ్

### సీరం ఇన్‌స్టిట్యూట్ కీలక నిర్ణయం!




న్యూఢిల్లీ,మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి:భారత్‌లో టీకాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా దేశీయ అవసరాలు తీర్చేందుకు సీరం ఇన్‌స్టిట్యూట్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. విదేశాలకు ఎగుమతి చేయదలచిన టీకా డోసులను ముందుగా అనుకున్న ప్రణాళిక ప్రకారం కాకుండా కాస్తంత ఆలస్యంగా సరఫరా చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. బ్రెజిల్, సౌదీ అరేబియా, మొరొక్కో, దేశాలకు కరోనా టీకా ఎగుమతి చేసేందుకు సీరం ఇన్‌స్టిట్యూట్ అంగీకరించిన విషయం తెలిసిందే. దీనితోపాటు.. టీకా ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా మరింతగా పెంపొందించుకునేందుకు సీరం నిర్ణయించుకున్నట్టు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వ్యాఖ్యానించాయి. బ్రిటన్‌లో టీకా కార్యక్రమం కాస్తంత నెమ్మదించబోతున్నట్టు అక్కడి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. సీరం నుంచి టీకా సరఫరా ఆలస్యం అయ్యే సూచనలు ఉన్నాయని కూడా బ్రిటన్ ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో..సీరం నిర్ణయానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.

## ఉద్ధవ్ థాకరేకు మహారాష్ట్రను పాలించే అర్హత లేదు : రవిశంకర్ ప్రసాద్



**న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి :** మహారాష్ట్రను పరిపాలించే నైతిక అర్హతను ఉద్ధవ్ థాకరే కోల్పోయారని కేంద్ర మంత్రి, బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కనీసం ఒక రోజైనా ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక అర్హత ఆయనకు లేదన్నారు. ముంబై నగర మాజీ పోలీస్ కమిషనర్ పరంబీర్ సింగ్ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేకు శనివారం ఓ లేఖ రాశారు. మహారాష్ట్ర హోం మంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. అనిల్ తన అధికారిక నివాసానికి పోలీసు అధికారులను గత కొన్ని నెలల్లో అనేకసార్లు పిలిపించుకున్నారని పేర్కొన్నారు. ముంబైలోని బార్లు, రెస్టారెంట్లు, ఇతర సంస్థల నుంచి నెలకు రూ.100 కోట్లు వసూలు చేసి, తనకు ఇవ్వాలని ఆదేశించారని చెప్పారు. ఈ సొమ్మును వసూలు చేసి, తనకు ఇవ్వాలని సస్పెండయిన ఏపీఐ సచిన్ వాజేను అనిల్ ఆదేశించారని తెలిపారు. అయితే హోం మంత్రి, ఎన్‌సీపీ నేత అనిల్ దేశ్‌ముఖ్ మిగతా 3లో..

### నేను గాయపడినా మనసు మార్చుకోలేదు: మంత్రి ఈటల

కరీంనగర్,మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: కులం, డబ్బు, పార్టీ జెండాను కాదని, మనిషిని గుర్తు పెట్టుకోవాలని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నియోజక వర్గం వీణవంక మండలం రైతు వేదికలను ప్రారంభించిన ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ధర్మం, న్యాయం తాత్కాలికంగా ఓడిపోవచ్చు కానీ శాశ్వతంగా ఓడిపోదని రాజేందర్ పేర్కొన్నారు. తాను గాయపడినా తన మనసు మార్చుకోలేదన్నారు. 20 ఏళ్ల ప్రస్థానంలో ప్రజలు తనను ఎంతో ఎత్తుకు తీసుకెళ్లారని తెలిపారు. "ఊరంతా ఒక దారి అయితే ఊసరవల్లికి ఒక దారి అన్నట్లు కొంతమంది ఉంటారు. మహాభారతంలో కౌరవులు, ధుర్యోధనుడు ఉండబట్టే పాండవులకు అంత పేరు వచ్చింది. రామాయణంలో కూడా రాముడు ఉన్నాడు. రావణుడు ఉన్నాడు. అలాగే మన సమాజంలో కూడా అందరూ ఉంటారు.

## ఆ మూడు నగరాల్లో లాక్‌డౌన్..



**భోపాల్, ప్రజాపాలన ప్రతినిధి :** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఆంక్షలు విధించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా అదే బాటలో కఠిన నిబంధనలను అమలుచేస్తోంది. రాష్ట్రంలో కూడా కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి చౌహాన్ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్, ఇండోర్, జబల్పూర్ నగరాల్లో ఆదివారం రోజున లాక్ డౌన్‌ను విధించారు. మూడు రోజుల క్రితమే ఈ ప్రకటన చేశారు. దీంతో శనివారం రాత్రి నుండి భోపాల్, ఇండోర్, జబల్పూర్ మూడు నగరాలు నిశ్శబ్ధమయ్యాయి. ఇకనుండి ప్రతి ఆదివారం రోజున ఈ మూడు నగరాల్లో లాక్ డౌన్‌ను అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు లాక్ డౌన్ కొనసాగుతుందని ప్రభుత్వం పేర్కొంది.

## కొత్త తరం నాయకులకు ఆదర్శం మల్లన్న..

### ఎన్నికలంటే డబ్బులు మాత్రమే కాదని నిరూపించే ప్రయత్నం లో విజయం

### నాయకులు నిరంతరం ప్రజలలోనే ఉండాలని ప్రయోగాత్మకంగా నిరూపించారు



మంచిర్యాల, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: అతడు ఒక సాధారణ వ్యక్తి, ఆత్మ విశ్వాసం తప్పా అతని వద్ద ఏలాంటి ఆస్థి పాస్తులు లేవు. కుటుంబ రాజకీయ నేపథ్యం అసలే లేదు. అతని తీన్మార్ దరువు మండలి ఎన్నికల్లో ప్రకంపనలు సృష్టించింది. ఇతర ప్రధాన పార్టీ అభ్యర్థులకు చెమటలు పట్టించింది. ప్రధాన పార్టీల మాదిరిగా ఆయనకు బూత్‌స్థాయి కార్యకర్తలు లేరు. అంగ, అర్థ బలాలు లేవు. ఉన్నదల్లా సామాజిక మాధ్యమాన్ని ఆధారంగా చేసుకొని సమస్యలను జనంలోకి తీసుకెళ్లగలిగే చతురత మాత్రమే. అదే బలంగా నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గంలో ప్రచారాన్ని నిర్వహించి అధికార పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పోటీ పడి ప్రథమ ప్రాధాన్య ఓట్లు సంపాదించిన ఆ సంచలనం...తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ (38).ఒక యూట్యూబ్ ఛానల్‌ను నమ్ముకొని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపైన సరళంగా, వ్యంగ్యంగా విమర్శనాస్త్రాలు సంధించడం, నిత్యం దినపత్రికల్లో వచ్చిన వార్తల్ని విశ్లేషిస్తూ ప్రధానంగా అధికార తెరాసపై విరుచుకుపడటం ఆయన నైజం. అదే ఇప్పుడు ఈ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచేలా చేసింది. ఆయన ఓట్ల వేట ముందు క్షేత్రస్థాయి వరకు కార్యకర్తలున్న ప్రధాన పార్టీలు భాజపా, కాంగ్రెస్‌లు తేలిపోయాయి. రాష్ట్రంలో ఇపుడు ఎటుచూసినా మల్లన్న గురించి న చర్చలే. నేటి రాజకీయ పార్టీల ను ఆత్మ పరిశీలన లో పడేసింది.

**పాదయాత్రతో జనంలోకి...**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి వచ్చిన మల్లన్న ఇప్పటికే రెండు సార్లు ఎన్నికల్లో పోటీచేశారు. మిగతా 2లో..

## ప్రభుత్వ ఆసుపత్రిలో సిటి స్కాన్ యంత్రాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



సిద్దిపేట, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి:సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో 5.45 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు మంత్రి హరీష్ రావు. 2.15 కోట్లతో సిటి స్కాన్ యంత్రాన్ని ,2.45 కోట్లతో ప్రస్తుతం ఉన్న ఐ సి యుకు 20 పడకలతో కూడిన మరొక వార్డును అందుబాటులో కి తెచ్చారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఒక్కో స్కాన్ కు సుమారు 5 నుంచి పదివేల వరకు పేదప్రజలు వెచ్చించే వారని సిటి స్కాన్ అందుబాటులో కి రావడంతో ఇకపై పేదప్రజలు తల ,చాతి లాంటి పరీక్షలు అందుబాటులో ఉండబోతున్నాయన్నారు. ఈ సేవలు అత్యవసర సమయాలలో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. 20 పడకల ఐ సి యు లో వెంటిలేటర్, మానిటర్ లాంటి అధునాతన సౌకర్యాలు ప్రజలు వినియోగించు కోవచ్చన్నారు. పేషెంట్ తో వచ్చిన అటెండర్ కు కూడా అటెండెన్స్ షెడ్ లను,వెయిటింగ్ హాల్ లను పేషెంట్ తోసహ భోజన వసతిని ఉచితంగా కల్పిస్తున్నామన్నారు. ఈ మధ్యే ప్రారంభించిన డయాగ్నాస్టిక్ సెంటర్ అద్భుతంగా పనిచేస్తుందని కితాబిచ్చారు. అత్యవసరం గా అవసరమయ్యే పరీక్షలన్నీ ఉచితంగా జరిపేలా ప్రజల కు అందుబాటులో కి తేవడం జరిగిందన్నారు. డయాలసిస్ సెంటర్ ను కూడా త్వరలో 3 పడకల ను పెంచబోతున్నట్లు తెలిపారు. దంతాలకు సంబంధించిన రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ను కూడా ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు రేపు అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుల కు కరోనా వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వేస్తారని ఈ అవకాశాన్ని జర్నలిస్టులు వినియోగించుకోవాలని తెలిపారు.



## మావోయిస్టులతో సంబంధం ఉన్న వ్యక్తి అరెస్టు





క్యాతన్‌పల్లి, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి:మంచిర్యాల జిల్లా కేంద్ర లోని క్యాతన్ పెల్లి కి చెందిన విద్యావంతుల వేదిక అధ్యక్షుడు గురిజాల రవీందర్ రావు ను మావోయిస్టుల తో సంబందాలు కొనసాగిస్తున్నట్లుగా బావించి ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.ఆయన ఇంట్లో పోలీసులు సోదాలు చేసి మావోయిస్టులకు సంబంధించిన సాహిత్యం, కీలక సమాచారం స్వాధీనం చేసుకున్నట్టు రామగుండం పోలీసు కమీషనర్ వి. సత్యనారాయణ తెలిపారు. రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో రామగుండం పోలీస్ కమీషనర్ వి. సత్యనారాయణ, మంచిర్యాల డిసిపితో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**ఈ సందర్భంగా అరెస్టు కు సంబంధించిన వివరాలు వెల్లడించారు**

ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి గద్దె రాడగిలో రెస్టారెంట్ నడుపుతున్న ఓ వ్యక్తి ఇంట్లో నమ్మదగిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గురిజాల రవీందర్ రావు గతంలో మావోయిస్ట కార్యకరాపాలలో మిగతా 3లో..



# రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధికి ఊతం

## జడ్పీ చైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డి

## అధికారులు బాధ్యతగా పనిచేయాలని పిలుపు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 21( ప్రజా పాలన ) : జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై జడ్పి స్థాయి సంఘాలు ఆదివారం సుదీర్ఘంగా చర్చించాయి. ముఖ్యంగా పాఠశాలల్లో కోవిడ్ కేసులు పెరగడం పట్ల జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయం హాల్లో జిల్లాస్థాయి సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలు, గురుకులాల్లో కోవిడ్ నిబంధనలు పాటించాలని డీఈవోకు సూచించారు. అలాగే ప్రతి మండలంలో కోవిడ్ పరీక్షలు పెంచాలని వైద్యాధికారులు ఆదేశించారు. పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీటి ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం పనులకు ఆర్థిక సంఘం నిధులు ఇప్పటికే మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగు పరుచాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఇచ్చే సబ్సిడీ పథకాలు వారికి చేరేల ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమత్తులు ఇంకా ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో మంజూరైన జడ్పీ పెండింగ్‌పనులన్నీ ఇప్పటికే రద్దు చేసినట్లు గుర్తు చేశారు. అయితే లోటు బడ్జెట్ వలన కొన్ని పనులకు బిల్లుల చెల్లింపు కొంతకాలం నిలుపుదల చేశామని అన్నారు. అయితే ప్రభుత్వం బడ్జెట్ లో ప్రత్యేక నిధులు కేటాయించిందని, వాటితో అభివృద్ధి పనులకు కొంత ఊతం లభిస్తుందని అన్నారు. అంతకు ముందు వ్యవసాయ స్థాయిసంఘం చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయం పై చర్చించారు. సమీకృత వ్యవసాయంపై రైతులకు అవగాహన పెంచాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. నాబార్డు నిధులతో మంజూరైన గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజ్ లు అవసరమున్న చోట నిర్మించాలని అన్నారు. అలాగే మహిళా శిశు సంక్షేమం, సాంఘీక సంక్షేమంపై స్థాయి సంఘాల చైర్ పరన్స్ సుజాత, చౌహన్ అరుణ దేషు అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, సీఈఓ ఉష, జడ్పీటీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ

భద్రాచలం, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి:ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో భద్రాచలం పట్టణ సీఐ స్వామి గారి ఆధ్వర్యంలో, ప్రొహిబిషన్ ఎస్. ఐ లు అయినా రంజిత్ కుమార్ రాముతమ సిబ్బందితో ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక బొలెరో వాహనం ఒక ఆటో ఒక మోటార్ సైకిల్ పై నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారి వాహనాలలో తనిఖీ చేయగా ప్రభుత్వం నిషేధిత గంజాయి ఉండటాన్ని గమనించారు ఈ తనిఖీలో వీరివద్ద 300 కేజీల గంజాయి లభించింది దీని విలువ సుమారు 45,00,000/-రూపాయలు ఉండును ముద్దాయిలను విచారించగా వారి పేర్లు 1. కిలో దునియా 2 .నాయక్ రాజేష్ 3. %ుశీఅస్త్రతీఱ% రాజేష్ 4. బి సాయి %ుశీఎబ% వీరందరూ డొంకరాయి గ్రామం ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారని చెప్పినారు మీరు ఈ గంజాయిని సీలేరు లోని పార్వతి నగర్ నుండి సారపాక కు తీసుకు వెళ్తున్నారని చెప్పినారు భద్రాచలం పట్టణం సరిహద్దులలో 24 గంటలు పోలీసులు తనిఖీలు జరుగుతుంటాయని నిషేధిత వస్తువులు అయినా గంజాయి మరియు మరి ఏ ఇతర వస్తువులను తరలించిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ టి స్వామి , ప్రొబేషనరీ ఎస్.ఐలు రంజిత్ కుమార్ %ఘీుఎబ% మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం తెరాస



బాలాపూర్, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపుమేరకు ప్రతి కార్యకర్త విజయానికి శ్రమించిన సైనికుల పని చేశారన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి , మహబూబ్ నగర్ నియోజకవర్గంలోనీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన మాజీ పి.వి నరసింహారావు గారి కూతురు అయినటువంటి సురభి వాణి దేవిగారికి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛ ఇచ్చి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ మేయర్ భర్త దీప్ లాల్ చౌహన్ పాల్గొన్నారు.

## ఈ నెల 24న జిల్లా కేంద్రంలో ఫ్రీడమ్ రన్

### జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 21, ప్రజాపాలన :75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్ర్యం జ్ఞాపకంగా ప్రభుత్వ నిర్ణయం మేరకు జిల్లాలో స్వతంత్ర భారత అమృత మహోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఈ నెల 24వ తేదీ ఉదయం గం? 6.30ని?లకు జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం వరకు ఫ్రీడమ్ రన్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మొదటి దిశాదినకర్మ పోతారాపల్లి జంగమ్మ



బాలాపూర్,మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ తెలంగాణా ఫోక్ సింగర్ పెద్దపులి ఈశ్వర్ సతీమణి పోతారాపల్లి జంగమ్మ గారి దశాధిన కర్మ, బాలాపూర్ మండలం మీర్ పేట్ కార్పొరేషన్ సమీపంలోని సాయి నగర్ కాలోని తన నివాసం లో పోతారపల్లి జంగమ్మ 10 నవంబర్ 1970 లో జన్మించి, భర్తకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న ఫోక్ సింగర్ ఈశ్వర్ తీరని అనుభూతులను మిగిలినచారు. పది రోజుల కింద మరణం 11 మార్చి 2021 పొందడం జంగమ్మ జరిగింది. పోతార పల్లి జంగమ్మ దశదిన కర్మకు ప్రముఖ గాయకులు వచ్చి సంతాపం వక్తం చేశారు. గంగపుత్ర నర్సింగ్, రాజ్ కుమార్ ,సింగర్ దేవన్నాద్ , సింగర్ సబ్రిస్టర్ కల్వకుర్తి మరియు పెద్దపులి ఈశ్వర్ అబిమానులు బారి ఎత్తున హాజరై సంతాపం వక్తం చేశారు. జంగమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రతి ఒక్కరూ కోరుకున్నారు. అదేవిధంగా ఫోక్ సింగర్ అయినటువంటి ఈశ్వర్ ను పరామర్శించారు.

## కొత్త తరం నాయకులకు ఆదర్శం మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

ఇదే పట్టభద్రుల నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి దాదాపు పదివేల ఓట్లు పొందారు.2019లో హుజూర్‌నగర్ ఉప ఎన్నికలోనూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. గత నాలుగు నెలల నుంచి ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోహా పాదయాత్ర నిర్వహించి ప్రజల్లోకి వెళ్లారు. స్థానిక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేవిధంగా ప్రజలను చైతన్యవంతం చేశారు. సుదీర్ఘంగా సాగిన పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లడంతో ఆయనపై కొంత సానుభూతి పెరిగింది.ఎన్నికల సరళిని పరిశీలిస్తే చాలా వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్య ఓట్లు వేసిన వారిలో ఎక్కువమంది మల్లన్నకు ద్వితీయ ప్రాధాన్య ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఆలేరు, భువనగిరి, నల్గొండ, జనగాం, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతాల్లో ఆయనకు భారీగా ఓట్లు పడ్డాయని తెలిసింది. ప్రజలు తమ సమస్యలు పరిష్కరించే వ్యక్తిగా గుర్తించి తనకు ఓట్లు వేశారని తీన్మార్ మల్లన్న అన్నారు. వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం ఇప్పటివరకు తాను చేసింది తక్కువేనని, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని ఆయన అన్నారు.

## ఎస్ న్యూస్ ఛానల్ లోగో లాంచ్

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



వికారాబాద్ మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: అన్ని రంగాలకు చెందిన వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు అందించి పాఠకుల మనస్సులను ఆకట్టుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ కుమార్ హితవు పలికారు. ఆదివారం జిల్లా కేంద్రంలో గల బ్లాక్ గ్రౌండ్ లో వికారాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను, ఎస్ న్యూస్ వికారాబాద్ ఛానల్ లోగోను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ..ఎస్ న్యూస్ వికారాబాద్ ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విపిఎల్ ( వికారాబాద్ ప్రీమియర్ లీగ్ ) క్రికెట్ టోర్నమెంట్ లో 40 క్రికెట్ జట్లు పాల్గొనడం విశేషమని ప్రశంసించారు. నేటి యువత చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శరీరం దృఢత్వంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని వివరించారు. క్రీడల వలన బుద్ధి వికాసంతో పాటు సమయ స్ఫూర్తి నిర్ణయం, క్రీడా నైపుణ్యం, సమిష్టి నాయకత్వ లక్షణం వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఆటగాడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. క్రీడల్లో గెలువు ఓటములు సహజమైనప్పటికీ గెలిచిన వారు ఓడిన వారిని అభినందించి ఇంకా మెరుగ్గా ఆడాలని ప్రోత్సహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, కౌన్సిలర్లు గాయత్రీ లక్ష్మణ్, అనంత్ రెడ్డి, ఆర్ నర్సింలు, నవీన్, చందర్ నాయక్, శ్రీదేవి, బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ మమత సాయిక్రిష్ణా గౌడ్, టీఆర్ఎస్ నేతలు లక్ష్మణ్, శేఖర్ రెడ్డి, సురేష్ గౌడ్, దీపు, మోముల రాజ్ కుమార్, సుభాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడైనా బిజెపి ఓటమితో కుంగి పోదు



బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజాపాలన : ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం బీజేపీదేనీ నమ్మి యువకులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు అన్నారు. బాలాపూర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ నాదర్గుల్ గ్రామం లో ఉన్న బిజెపి కార్యాలయంలో ఆదివారం నాడు వెంకటేశ్వర కాలనీల యువకులు కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మహేశ్వరం గడ్డపై భవిష్యత్ లో బీజేపీ జెండా ఎగరటం ఖాయమన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి. మాట్లాడుతూ..... బడంగ్ పేట కార్పొరేషన్ బాలాపూర్ లోని వెంకటేశ్వర కాలనీ నుంచి యువకులు బీజేపీలో చేరేందుకు సొంత నిర్ణయాలకు బీజేపీ నియమ నిబంధనలు శాశ్వత నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.. నైతికంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమన్నారు. అయినా ఓటమిని విశ్లేషించుకుని భవిష్యత్ లో బీజేపీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త, నాయకులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నడికుడి యాదగిరి, రవికాంత్ గౌడ్, నర్సింగ్ యాదవ్ సహా బీజేపీ నాయకులు తదితరులు యువకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సుపరిపాలనకు పట్టం కట్టిన పట్టభద్రులు



ఖమ్మం (ప్రజాపాలన ప్రతినిధి) మార్చి 21 :ఖమ్మం సీఎం కేసీఆర్ సూపరి పాలనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇ సురభి వాణి ల గెలుపే నిదర్శనమని ఖమ్మం మాజీ ఎంపీ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుకు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలుగీటురాయిగా నిలుస్తాయని తెలిపారు కొన్ని జాతీయ పార్టీలు ఆసత్యాలను నమ్ముకుని తప్పుడు ఆరోపణలతో లబ్ధి పొందాలని ప్రయత్నం చేశారని తెలిపారు పట్టభద్రులు ఉద్యోగులు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలిచారు సరైన సమయంలో కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సాగుతున్న అభివృద్ధి కి మద్దతు పలికారు టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పట్టభద్రులకు పొంగులేటి కుధన్యవాదాలు తెలియజేశారు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలు నాయకులు కు అభినందనలు తెలియజేశారు నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల స్థానం నుంచి గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి.. హైదరాబాద్. మహబూబ్ నగర్. రంగారెడ్డి. స్థానం నుంచి విజయం. సాధించిన పివి. కుమార్తె సురభి వాణి దేవి లకు కు శుభాకాంక్షలు తెలిపారు తెలిపారు రానున్న ఈ రోజుల్లో ఎన్నికలు ఏవైనా నా గెలుపు మాత్రం టిఆర్ఎస్ పార్టీ దేనని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు

## పల్లా గెలుపుకు అభినందనలు తెలిపిన లింగాల



మధిర మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి : ఎమ్మెల్సీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి విజయానికి కృషిచేసిన ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు గారికి అభినందనలు తెలియపరిచిన మధిర మండల మరియు పట్టణ టిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ రావు బొగ్గుల భాస్కర్ రెడ్డి టిఆర్ఎస్ పట్టణ బాధ్యులు కనుమూరు వెంకటేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, మొండితోక జయకర్, కౌన్సిలర్లు ఇక్బాల్, ప్యారి కరివేద సుధాకర్ బి.వి.ఆర్ మెండెం వెంకయ్య, పల్లపోతు ప్రసాదరావు జేవీ రెడ్డి శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు, రామాలయం చైర్మన్ దొడ్డ మురలీకృష్ణ పరిశ శ్రీనివాసరావు, ఆవులు రామకృష్ణ, మిరియాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తం దానం చేసి నిండు ప్రాణాన్ని రక్షించు

### పట్లూర్ గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 21 ( ప్రజా పాలన ) : అనుకోని ప్రమాదాల కారణంగా అధిక రక్త శ్రావమై వెలకట్టలేని ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని పట్లూర్ గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పరిధిలోని మర్పల్లి మండలానికి చెందిన పట్లూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, రక్త దాన శిబిరాన్ని కేతన మల్టీ స్పెషల్ ఆసుపత్రి సౌజన్య%శీ%తో టిఆర్ఎస్ మర్పల్లి మండల ఉపాధ్యక్షుడు దేవరదేశి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సుమారు 300 మంది వరకు తమ జబ్బుల గురించి డాక్టర్లకు చెప్పి తగు మందులను ఉచితంగా తీసుకున్నారని వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ప్రత్యేక చికిత్స నిమిత్తం మంచి ఆసుపత్రులకు సిఫారస్ చేశారు. 50 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా రక్తం దానం చేయడం విశేషమని కొనియాడారు. రక్తం దానం చేయడంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన ప్రత్యక్ష దేవతగా కీర్తింపబడుతారని ప్రశంసించారు. మారుతీ క్లినిక్ సెంటర్ లో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ స్వప్న సురేష్, ఉప సర్పంచ్ మోహిజ్, నాయకులు జి. అశోక్, సంగన్న, నర్సిములు, వికాస్, డాక్టర్లు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జి జి.శ్రీదేవిని కలిసిన జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 21, ప్రజాపాలన :జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో విచ్చేసిన హైకోర్టు జడ్జి జి.శ్రీదేవిని సి.సి.సి. నస్పూర్ లోని సింగరేణి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి మర్యాద పూర్వకంగా కలిశారు.



# నియోజకవర్గంలో మున్సిపల్ కోర్టు ఏర్పాటు చేయాలని వినతి



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ కోర్టు ఏర్పాటుకు అసెంబ్లీలో అనుమతి పొందాలని టిఆర్ఎస్ నాయకులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రెండు సర్కిళ్లు, రెండు మున్సిపాలిటిలు, ఒక మున్సిపల్ కార్పొరేషన్, ఐదు పోలీస్ స్టేషన్లు ఉన్నాయన్నారు. రోజు రోజుకు విస్తరిస్తున్న కాలనీలు, అతి పెద్ద పారిశ్రామిక వాడలో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవనోపాధికై వలస వస్తున్నారన్నారు. ప్రతి రోజు ఆయా పోలీస్‌స్టేషన్లలో వందలాది పలు రకాల కేసులు నమోదు అవుతున్నాయన్నారు. శాసన సభలో స్పీకర్, సీఎం కెసిఆర్, న్యాయశాఖ మంత్రితో అనుమతి పొందాలన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎస్ఆర్ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొత్త కొత్త వెంచర్లు, అపార్టుమెంట్లలో అభివృద్ధి చెందుతుందని, దీంతో ఎస్ఆర్ఓ కార్యాలయంపై క్రయ విక్రయాదారులపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌కు ప్రత్యేక ఎస్ఆర్ఓ కార్యాలయం ఏర్పాటుకై సంబంధిత అధికారులు, మంత్రితో చర్చించి క్రయ విక్రయ దారులకు వెసులుబాటు కల్పించాలన్నారు. ఎస్ఆర్ఓ, ఎంఆర్ఓ, ఎక్సైజ్ కార్యాలయాలకు స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొలా రవీందర్ ముదిరాజ్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూధన్‌రాజు, సుదర్శన్, రాజు చారి పాల్గొన్నారు.

## ఉద్ధవ్ థాకరేకు మహారాష్ట్రను పాలించే అర్హత లేదు : రవిశంకర్ ప్రసాద్

(మొదటిపేజీ తరువాయి)

స్పందిస్తూ, తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తనపై నిరాధార ఆరోపణలు చేసిన పరంబీర్ సింగ్‌పై పరువు నష్టం దావా వేస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్ ఆదివారం మాట్లాడుతూ, పరంబీర్ సింగ్ చేసిన ఆరోపణలు తీవ్రమైనవేనని, అయితే ఆయన ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరేకు రాసిన లేఖలో సరైన ఆధారాలేవీ లేవని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ, అనిల్ దేశ్‌ముఖ్ రాష్ట్ర హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆదివారం మాట్లాడుతూ, మహారాష్ట్రను కనీసం ఒక రోజు అయినా పరిపాలించే నైతిక అర్హతను ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే కోల్పోయారని ఆరోపించారు. మహారాష్ట్ర హోం మంత్రి టార్గెట్ రూ.100 కోట్లు అయితే, మిగిలిన మంత్రుల టార్గెట్ ఎంత? అని ప్రశ్నించారు. ముంబై నగర మాజీ పోలీస్ కమిషనర్ పరంబీర్ సింగ్ ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్‌కు వివరాలు ఎందుకు చెప్తున్నారని ప్రశ్నించారు.

## సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులు

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారధులని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. చింతల్ డివిజన్ ఎన్ఎల్‌బినగర్ (పద్మశాలి బస్తీ) సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మార్యద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ కాలనీలో ఎలాంటి సమస్యలున్న ఐకమత్యంతో తన దృష్టికి



తీసుకవస్తే పరిష్కరిస్తానన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షులు ప్రభుకుమార్, ప్రధాన కార్యదర్శి హనుమంతు, కోశాధికారి కిషోర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కృషి సురభి వాణిదేవి విజయం

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్

కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి సురభి వాణిదేవి గెలుపుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కె.ఎం.ప్రతాప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సురభి వాణిదేవి విజయం సాధించిన సందర్భంగా ఆదివారం జీడిమెట్ల డివిజన్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి సీఎం కెసిఆర్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సురభి వాణిదేవిని గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటింది

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా మంజూరు చేసిన రూ.12.47 లక్షల చెక్కులను ఆదివారం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దీదీ..మీకాలు నా తలపై పెట్టండి, కానీ..

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**బంకుర, ప్రజాపాలన ప్రతినిధి :** టీఎంసీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ప్రధాని మోదీ చురకలు వేశారు. బెంగాల్‌లో మీరు అభివృద్ధి ఏమిటో చెప్పండని ప్రశ్నించారు. బెంగాల్ లోని బంకురలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ... "దీదీ...మీరు నా తలపై కాలు పెట్టండి, తన్నండి, కానీ, బెంగాల్ అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా మాత్రం నన్ను నిరోధించలేరు" అని అన్నారు.

**ఫేస్ కాదు, ప్రజాసేవ ముఖ్యం**

ప్రజాస్వామ్యంలో ముఖం కంటే ప్రజాసేవ ముఖ్యమని మోదీ పేర్కొన్నారు. 'నా ముఖం నచ్చడం లేదని దీదీ అంటున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాసేవ ముఖ్యం కానీ ఫేస్ కాదు' అని మోదీ చమత్కరించారు. పదేళ్లుగా ఉత్తుత్తి హామీలు ఇవ్వడానికే దీదీ పరిమితమయ్యారని, మీరు చేసిన పనులేమిటో చెప్పాలని ప్రధాని నిలదీశారు. ఆట మొదలైందని దీదీ చెబుతున్నారని, అయితే ఆమె ఆట ముగిసిందని ప్రజలు చెప్పబోతున్నారని అన్నారు. బ్రిగేట్ గ్రౌండ్‌తో పోటీ పడుతున్నట్టుగా ఎక్కడ చూసినా జనమే తన



కంటికి కనపిస్తున్నారంటూ సభికులను ప్రధాని ఉత్సాహపరిచారు.

**'అబద్ధాల' మేనిఫెస్టో అది**

గౌహతి: అధికారంలోకి రావడమే ఏకైక ఉద్దేశంగా కాంగ్రెస్ అబద్ధాలతో హామీలు గుప్పిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అసోం అభ్యున్నతకి ఒక విజన్ కానీ, సిద్ధాంతం కానీ ఆ పార్టీకి లేవని ఆరోపించారు. అసోంలోని బోకఖత్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, అసోం ప్రజలకు కాంగ్రెస్ 5 హామీలు ఇచ్చిందని, నిజానికి బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టడమే కాంగ్రెస్ ఏకైక మంత్రమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ తహతహలాడుతోందన్నారు. ఖాళీ ఖజానాను నింపుకోవడమే వారి లక్ష్యమని విమర్శించారు. వారికి ఎలాంటి దూరదృష్టి లేదని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న 5 హామీలను నమ్మవద్దని ప్రధాని సూచించారు. అవన్నీ తప్పుడు వాగ్దానాలని అన్నారు. 'కాంగ్రెస్ హయాంలో అసోంలో శాంతియుత పరిస్థితి ఉండేదా అన్నదే ప్రశ్న. ఇప్పుడు ఎన్డీయే హయాంలో అసోంలో శాంతి, సుస్థిరత నెలకొంది. కాంగ్రెస్ పాలనలో అసోంను లూటీ చేయాలనే ఆలోచనే ఉండేది. ఎన్డీయే పాలనలో రాష్ట్రం అభివృద్ధిపరంగా కొత్తపుంతలు తొక్కుతోంది' అని మోదీ అన్నారు.

ప్రపంచ ప్రఖ్యాత ఒంటి కొమ్ము ఖడ్గమృగాలను కాంగ్రెస్ కాపాడలేకపోయేదని, బీజేపీ పాలనలో అక్రమ వేటగాళ్లను జైళ్లకు పంపిందని అన్నారు. అసోం సంస్కృతి, సంప్రదాయాలు, భాష, ఉత్సవాలు దేశానికి గర్వకారణమని అన్నారు. బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని కాపాడటానికి తమ పార్టీ కష్టించి పనిచేస్తుందని తాను భరోసా ఇస్తున్నట్టు ప్రధాని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో అసోంలో అటవీ ప్రాంతం విస్తరించామని, ఒక్క చమురు, గ్యాస్ రంగంలో రూ.40,000 కోట్లు ఇన్వెస్ట్ చేశామని, అసోం దర్శన్ పేరుతో 9,000 నామ్‌గర్‌లు, ఇతర మత సంస్థల్లో మౌలిక వసతులు కల్పించామని ప్రధాని చెప్పారు. టీ కార్మికులను ఏళ్ల తరబడి కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, తాము టీ వర్కర్ల విద్య, ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాము వాగ్దానం చేసిన రూ.351 రూపాయల రోజువారీ వేతనం ఇవ్వలేక పోవడంపై టీ కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేశారని, మరోసారి తమకు అధికారం ఇస్తే టీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించేందుకు కృషి చేస్తామని చెప్పారు. 126 అసెంబ్లీ స్థానాలున్న అసోంలో మూడు విడతలుగా పోలింగ్ జరుగనుంది. తొలి విడత పోలింగ్ ఈనెల 27న జరుగుతుంది. ఫలితాలు మే 2న వెలువడుతాయి.

## మావోయిస్టులతో సంబంధం ఉన్న వ్యక్తి అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొని కోర్టులో లొంగిపోయాడని తెలిపారు. అతని వద్ద నుండి మావోయిస్టు పార్టీకి సంబంధించిన వివిధ రకాల సాహిత్యంతో పాటు రెండు మెమోరీ కార్డులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. రవీందర్ రావు క్యాతన్పల్లి గ్రామపంచాయితీ ఉన్న సమయంలో సర్పంచ్ గా పనిచేశాడని తెలిపారు. 1978 సంవత్సరంలో యువకునిగా ఉన్న సమయంలో ఉత్తర తెలంగాణలో రాడికల్ యూత్ లో పనిచేసాడని అన్నారు. 1981లో సింగరేణి కార్మిక సమాఖ్యలో మొట్టమొదటి సెక్రెటరీ జనరల్ గా పనిచేశారని తెలిపారు. 1981 నుండి 1985 వరకు తన కార్యకలాపాలు నిర్వహించాడని, అనంతరం పోలీసులు పట్టుకునే సమయానికి లొంగిపోయినట్లు తెలిపారు. తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడిగా ఉన్నట్లు తెలిపారు. ఆదివాసీల సంఘాలు, డిటిఎఫ్, విద్యా సంస్థలకు సంబంధించిన సంఘాలతో పాటు వివిధ సంఘాల పట్ల మావోయిస్ట భావాజాలాన్ని విస్తరింపచేసేవిధంగా ఉండేవాడని తెలిపారు. ఇది కొనసాగుతుండగా విస్తరాకు పేరిట హోటల్ వ్యాపారం మొదలు పెట్టినట్లు తెలియజేశారు. మొత్తంగా వృత్తికి, ప్రవృత్తికి ఎటువంటి సంబంధం లేకుండా అర్బన్ మావోయిజంగా పనిచేసినట్ల తెలియజేశారు. గత సంవత్సరం నవంబర్ లో మావోయిస్టు పార్టీలో పనిచేసే సెంట్రల్ కమిటి మెంబర్ వారణాసి సుబ్రహ్మణ్యం తో పాటు అతని భార్యకు 20 రోజుల పాటు షెల్టర్ ఇచ్చినట్ల తమ ఇన్విస్టిగేషన్లో తెలియజేసినట్లు పేర్కొన్నారు. అర్బన్ ఏరియాలో మావోయిస్టు భావాజాలాల వ్యాప్తిని కొనసాగించేవాడని తెలిపారు. అందుగకు గాను గురిజాల రవీందర్ ను అరెస్టు చేసినట్లు తెలియజేశారు. చట్టపరంగా 120 సెక్షన్లతో పాటు వివిధ సెక్షెన్లలో కేసు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రహెమాన్, మందమర్రి సిఐ ఎడ్ల మహేష్, రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై కె.రవిప్రసాద్,కాసిపేటఎస్సై రాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం - ఓసిడిఆర్

క్యాతన్పల్లి, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో మేధావులను, ప్రజాసంఘాల నాయకులను రాష్ట్ర ప్రభుత్వం, యంత్రాంగం చేస్తున్న దాడులను, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓసిడిఆర్) తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. నరసింహ, ఉపాధ్యక్షుడు మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలో విద్యావంతుల వేదిక అధ్యక్షుడు రవీందర్ ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ప్రకారం పోరాడుతున్న ఉద్యమకారులపై కేసుల పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. హక్కుల నేతలపై జరుగుతున్న నిర్బంధాన్ని మేధావులు ఖండించాలని అన్నారు. అరెస్టు చేసిన విద్యావంతుల వేదిక అధ్యక్షుడిని భేషెరతుగా విడుదలన చేయాలని డిమాండ్ చేశారు.




ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 22, మార్చి 2021

# మార్చి 26 భారత్ బంద్ ఎందుకు?

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చి 26న భారత్‌బంద్ నిర్వహించాల్సిందిగా రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. కేంద్ర కార్మిక సంఘాలు ఈ బంద్ పిలుపును బలపర్చాయి. దేశవ్యాప్త బంద్‌లో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో బంద్‌ను విజయవంతం చేయాలని మార్చి 17న విజయవాడలో జరిగిన రాష్ట్ర రైతు మరియు విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ లోని కార్మిక సంఘాల సదస్సు తీర్మానించింది. అనేక విద్యార్థి, యువజన సంఘాలు ఇప్పటికే ఈ బంద్‌ను బలపరిచాయి. వామపక్ష పార్టీలు ఈ బంద్‌కు మద్దతుగా ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొనాలని తమ కార్యకర్తలను ఆదేశించాయి. వై.యస్.ఆర్.కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన లాంటి ప్రధాన రాజకీయ పక్షాలు కూడా ఈ బంద్‌ను విజయవంతం చేయడానికి కృషి చేయాలి.

**విశాఖ ఉక్కుపై ఎందుకింత ద్వేషం?**

విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం ఆనాటి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమైక్య రాష్ట్ర ప్రజలు చాలా పెద్ద పోరాటం చేశారు. ఈ ఉద్యమంలో 32 మంది ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారు. చివరికి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఉక్కు పరిశ్రమ సాధించుకున్నారు. ఈ పరిశ్రమ కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి రూ.5 వేల కోట్లు. కాని ఇప్పటికే ఈ పరిశ్రమ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూ.42 వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి మరో రూ.9 వేల కోట్లు... పన్నులు, డివిడెండ్ల రూపంలో అందింది. ప్రత్యక్షంగా 32 వేల మందికి, పరోక్షంగా మరో 50 వేల మందికి ఉపాధి కల్పించింది. ఈ పరిశ్రమకే గనుక సొంత ఇనుప ఖనిజం గనులను కేటాయించి ఉంటే వేల కోట్ల నికర లాభాలతో ఉండేది. జిందాల్, మిట్టల్, టాటా, వేదాంత, పోస్కో లాంటి ప్రైవేట్ కంపెనీలకు ఇనుప ఖనిజాన్ని కేటాయించి విశాఖ ఉక్కుకు నిరాకరించిన ఫలితంగా నష్టాలు కనపడుతున్నాయి. దీని బాధ్యత కేంద్రానిదే. ఈ కారణాన్ని చూపి ఈ పరిశ్రమను అమ్మేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. సుమారు రూ.3 లక్షల కోట్ల విలువ చేసే ఈ పరిశ్రమ, దానికి అనుబంధంగా ఉండే వేల ఎకరాల భూములను కేవలం రూ.13 వేల కోట్లకు పోస్కో కంపెనీకి ధారాదత్తం చేయడానికి బిజెపి ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నది. దక్షిణ కొరియాకు చెందిన ఈ కంపెనీకి దేశ ప్రజల విలువైన ఆస్తులను కారుచౌకగా అమ్మేయడమే దేశభక్తా? ఏదేమైనా విశాఖ ఉక్కును కాపాడుకోవాలి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా కుహనా జాతీయవాదులకు, వారి అంధ భక్తులకు మనం తగిన సమాధానం చెప్పాలి.

**వ్యవసాయ చట్టాలు ఎవరి కోసం?**

కేంద్ర ప్రభుత్వం చేసిన మూడు వ్యవసాయ చట్టాలు రైతాంగానికి, ప్రజలకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తాయి. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల విలువ చేసే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మార్కెట్లను అప్పగించడమే ఈ చట్టాల ధ్యేయం. క్రమబద్ధమైన మార్కెట్ యార్డులు లేకుండా చేయడం వల్ల రైతులు తమ ఉత్పత్తులను కారుచౌకగా అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఈ చట్టాల్లో మద్దతు ధర మాటే లేకుండటం బిజెపి ప్రభుత్వ రైతు వ్యతిరేక కుట్రకు నిదర్శనం. వ్యవసాయ ఉత్పత్తులను కారుచౌకగా కొనుగోలు చేసి గోదాముల్లో భారీగా నిల్వ చేసుకోవడానికి ఈ చట్టాలు కంపెనీలకు హక్కునిస్తున్నాయి. దీని వలన నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలపై భారాలు పడతాయి. ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. ధరలు ఎంత పెరిగినా రాష్ట్ర ప్రభుత్వాలు, విజిలెన్స్ శాఖ, పోలీసులు గోదాముల జోలికి పోరాదని ఈ చట్టాలు నిర్దేశిస్తున్నాయి. తద్వారా సరుకుల కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచి విపరీతంగా లాభాల పంట పండించుకోవడానికి కార్పొరేట్ కంపెనీలకు అవకాశం ఏర్పడుతోంది. కాంట్రాక్ట్ వ్యవసాయం పేరిట కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులు తమ సొంత పొలాల్లో పాలేర్లుగా పనిచేసే విధానాన్ని ఈ చట్టాలు సృష్టిస్తాయి. అందుకే రైతాంగం, వ్యవసాయ నిపుణులు, అభ్యుదయ మేధావులు ఈ చట్టాలను వ్యతిరేకిస్తున్నారు. అయితే కార్పొరేట్లకు ఊడిగం చేయడమే లక్ష్యంగా దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ, బిజెపి పాలకులు... ప్రజల నుంచి వెలువడుతున్న వ్యతిరేకతను ఏమాత్రం లెక్కచేయడంలేదు. తమ దుర్మార్గపు విధానాలను బలవంతంగా దేశంపై రుద్దుతున్నారు.

**కార్మికులపై మోడీ ప్రభుత్వ ఏకపక్షం యుద్ధం..**

కార్పొరేట్ల సేవలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవల కార్మిక సంస్కరణలను మరింత వేగంగా అమలు చేస్తున్నది. బ్రిటీష్ కాలం నుండి దేశంలోని కార్మికవర్గం అనేక పోరాటాల ద్వారా, త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండా తన మంద బలంతో ఆమోదింపచేసింది. పాత కార్మిక చట్టాల్లో కార్మికులకు ఉండే అంతో ఇంతో ప్రయోజనాన్ని కూడా ప్రస్తుత లేబర్ కోడ్లలో తొలగించేసింది. కార్మిక శాఖకు ఎగ్జిక్యూటివ్ అధికారాలను తొలగించింది. కోరల్లేని తాచు లాంటి లేబర్ కోడ్లు అలంకార ప్రాయమే తప్ప ప్రయోజనం శూన్యం. పైగా పారిశ్రామిక యాజమాన్యాలు చిరకాలంగా కోరుతున్న "హైర్ అండ్ ఫైర్" విధానాన్ని వీటి ద్వారా అమల్లోకి వచ్చింది. కార్మికులు, ఉద్యోగులు ఎప్పటికీ పర్మినెంట్ కాని పద్ధతిలో 'ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్' అమల్లోకి వచ్చింది. పారిశ్రామిక ప్రమాదాల్లో కూడా యజమానులకు బాధ్యత లేకుండా కోడ్‌లు రూపొందించింది. దేశంలోని కోట్లాది కార్మికులు ఈ లేబర్ కోడ్ల వల్ల ఆధునిక బానిసలుగా మార్చబడ్డారు. ప్రపంచంలోకెల్లా అతి తక్కువ వేతనాలతో అత్యధిక గంటలు పని చేస్తున్నది భారతదేశంలోనేనని ఐఎల్ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) తాజా అధ్యయనం నిర్ధారించింది.

**దేశాన్ని కారుచౌకగా కట్టబెట్టడానికే..**

దేశంలో ప్రైవేటీకరణ ప్రక్రియను మోడీ ప్రభుత్వం వేగవంతం చేసింది. రైల్వేలు, బ్యాంకులు, ప్రభుత్వరంగ పరిశ్రమలు, గనులు, ఖనిజ వనరులు సర్వస్వాన్ని ప్రైవేటుపరం చేయడమే విధానంగా నరేంద్ర మోడీ 'ఆత్మనిర్భర్ భారత్' పేరుతో కొత్త పథకాన్ని ప్రకటించారు. దేశ సంపదను కారుచౌకగా కార్పొరేట్లకు అప్పగించడమే ఈ ఆత్మనిర్భరతలో ఉన్న అసలు కిటుకు. గతంలో 'స్వదేశీ జాగరణ మంచ్' పేరుతో బిజెపి కార్యకర్తలు నానా యాగీ చేశారు. ప్రస్తుత ప్రైవేటీకరణ పట్ల వారి నోళ్ళు పడిపోయాయి. అధికారం వచ్చే వరకు ఒక మాట, అధికారం వచ్చిన వెంటనే దానికి భిన్నమైన మాట వీరి విధానం. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా అన్ని పరిశ్రమలను అమ్మివేయడమే తమ విధానంగా బిజెపి మంత్రులు పదే పదే ప్రకటించడాన్ని బట్టి...దేశ సంపదను పెట్టుబడిదారులకు అప్పగించడానికి వీరు ఎంతగా తహతహలాడుతున్నారో అర్థమవుతోంది. స్వదేశీ పెట్టుబడిదారులే కాదు. విదేశీ పెట్టుబడిదారులకు కూడా ఎర్ర తివాచీ పరచి స్వాగతం చెప్పడం బిజెపి ప్రభుత్వం ప్రత్యేకత. బ్యాంకులు, బీమా, ఆర్థిక సంస్థలు, పారిశ్రామిక సంస్థలు మొదలుకొని ప్రకృతి వనరుల వరకు ఎవరికి ఏది ఇష్టమైతే అది తీసుకోండని స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారుల ముందు సాగిలపడే ప్రభుత్వాన్ని మోడీ హయాంలో చూస్తున్నాము. దేశంలోని నౌకాశ్రయాలు, అనేక విమానాశ్రయాలు ఇప్పటికే తమ సన్నిహితుడు గౌతమ్ అదానికి కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. భారీగా పన్ను రాయితీలిచ్చినా బ్యాంకులకు కట్టాల్సిన వాయిదా సొమ్మును కూడా ఎగ్గొడుతున్న కార్పొరేట్లు బిజెపి కి అత్యంత సన్నిహితులు. ఇది ఆత్మనిర్భరత కాదు. విధ్వంసమే. భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఇన్నాళ్లు పనిచేసిన ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలు, పరిశ్రమలను ధ్వంసం చేయడం స్వదేశీ, విదేశీ ప్రయివేటు కంపెనీలకు అప్పజెప్పడం దేశభక్తులు చేయకూడని దుర్మార్గం.

**మోడీ గత విధానాలు దేశానికి మేలు చేశాయా?**

1) మోడీ ప్రభుత్వం 2018లో చేసిన పెద్ద నోట్ల రద్దు ప్రజల పాలిట శాపంగా మారి తమ డబ్బును పొందేందుకు క్యూలో నిలబడి 120 మంది ప్రజలు చనిపోయారు. వంద రోజుల్లో అద్భుత ఫలితాలు వస్తాయని ఆ రకంగా రాకపోతే తనను బహిరంగంగా ఉరితీయమని మోడీగారే సెలవిచ్చారు. ఏం జరిగింది? నోట్ల రద్దు వల్ల కొత్తగా నల్లధనమేమీ బయటకు రాలేదని, రద్దయిన నోట్ల కంటే అధికంగా నోట్లు వాపసు వచ్చాయని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. మరి మోడీ విధానం ఎవరికి మేలు చేసింది. 2) ఒకే దేశం ఒకే పన్ను పేరిట జిఎస్‌టి పన్నును బలవంతంగా బిజెపి ప్రభుత్వం అమలు చేసింది. జిఎస్‌టి లో ఉన్న షరతులను అమలు జరపలేని అనేక చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి. దీని వల్ల సుమారు 30 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ పన్ను వల్ల ప్రజలపై భారాలు పెరగడం, రాష్ట్రాలు తమ ఆదాయాలను కోల్పోవడం తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం శూన్యం. 3) మేక్ ఇన్ ఇండియా పేరుతో మోడీ ప్రారంభించిన విధానం 'ఫ్లాప్ ఇన్ ఇండియా'గా మారింది. భారీ సంఖ్యలో పరిశ్రమలు వస్తాయని, కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తామని మోడీగారు ప్రజలను భ్రమ పెట్టారు. ఆచరణలో కొత్త ఉద్యోగాలు రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా మూతబడి అనేక మంది కొత్తగా నిరుద్యోగ సైన్యంలో చేరారు. ఎన్నికల్లో ఒక్కసారి గెలిపిస్తే విదేశీ బ్యాంకుల్లో ఉన్న లక్షల కోట్ల నల్ల ధనాన్ని తెచ్చి ప్రజలకు పంచుతామన్నారు. ఒక్క రూపాయి తేలేకపోయారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఆకాశాన్నంటడమే మోడీ గొప్పతనం. కొత్త ఉద్యోగాలు రాకపోగా దేశంలో నానాటికి నిరుద్యోగం పెరుగుతూ ఉంటే ఏ మాత్రం పట్టించుకోకపోవడం ఈ బధిరాంధ ప్రభుత్వ ఘనత. దేశంలోని సాధారణ ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి కేవలం కార్పొరేట్ కంపెనీలకు మాత్రమే పన్ను రాయితీల ద్వారా, బ్యాంకుల ద్వారా రూ.లక్షల కోట్లు అప్పనంగా అందిస్తున్న మోడీ అండ్‌కో కు ప్రజలు బుద్ధి చెప్పాలి. అందులో భాగంగానే ప్రజానీకం స్వచ్ఛందంగా పెద్దఎత్తున కదిలివచ్చి మార్చి 26 బంద్‌ను విజయవంతం చేయాలి.

# పాశ్చాత్య ప్రశంసలే ప్రామాణికమా?




విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ పై ఇప్పుడు ఒక పెద్ద కార్యభారం పడింది. 'ఉదారవాద' అనే విశేషణంతో గౌరవం పొందే యోగ్యత లేని ప్రభుత్వానికి ఉదారవాద తళ తళలు, నిగ నిగలు సంతరింప చేయడమే ఆ బృహత్ బాధ్యత. విదేశాలతో సంబంధాలను పర్యవేక్షించడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రజా సంబంధాలను నెరపే మరో బృహత్తర పాత్ర కూడా ఆయన నిర్వర్తిస్తున్నారు. అంతర్జాతీయంగా నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింప చేయడమే ఆయన కర్తవ్యం. ఇదొక సంక్లిష్ట కార్యం. సవాళ్లతో కూడుకున్న పని. ఆ కర్తవ్యాన్ని జైశంకర్ తన శాయశక్తులా నిర్వహిస్తున్నారు. అయితే అప్పుడప్పుడు తడబడుతున్నారు. సమర్థంగా నిర్వహించలేకపోతున్నారు. అయితే ఇందుకు మన గౌరవనీయ విదేశాంగ మంత్రిని తప్పుపట్ట కూడదు. వారం రోజుల క్రితం ఒక మీడియా సంస్థ నిర్వహించిన ఒక సదస్సులో కొన్ని ప్రశ్నలకు ఆయన ప్రతిస్పందించిన తీరును గమనించారా? ప్రపంచ దేశాల ప్రజాస్వామ్య స్థాయిని నిర్ధారించే రెండు ప్రముఖ సంస్థలు భారత్ స్థానాన్ని తగ్గించడం గురించి సభికులు ప్రశ్నించారు (అమెరికాకు చెందిన ప్రభుత్వేతర సంస్థ 'ఫ్రీడమ్ హౌస్' తన తాజా నివేదికలో 'పాక్షిక స్వేచ్ఛ'గల దేశంగా మాత్రమే భారత్ ను వర్గీకరించింది. 'పౌర స్వేచ్ఛ'ల విషయంలో భారత్ కు గత ఏడాది కంటే ఈ ఏడాది ఆ సంస్థ తక్కువ రేటింగ్ ఇచ్చింది. అలాగే స్వీడన్ కు చెందిన 'వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ' (వి–డెమ్) అనే సంస్థ కూడా భారత్‌ను ఒక 'ఎలక్టోరల్ ఆటోక్రసీ'గా శ్రేణీకరించింది.

ఈ విషయాలపై జైశంకర్ తీవ్రంగా ప్రతిస్పందించారు. 'ఇది పూర్తిగా కపటత్వం. కొంతమంది తమను తాము ప్రపంచ సంరక్షకులుగా నియమించుకున్నారు. భారత్ లోని బాధ్యతాయుతులు తమ ఆమోదం కోసం ఆరాటపడక పోవడాన్ని సహించలేకపోతున్నారు. తాము కోరుతున్న విధంగా భారతీయులు వ్యవహరించకపోవడాన్ని వారు భరించలేకపోతున్నారు. తత్కారణంగా వారు తమ సొంత నిబంధనలు రూపొందించుకుని, ప్రమాణాలు నిర్దేశించుకుని తీర్పులు వెలువరిస్తున్నారు. తమ తీర్పులు ప్రపంచ స్థాయిలో ప్రామాణిక మైనవి అయినట్టుగా వారు వ్యవహరిస్తున్నారు' అని జైశంకర్ ధ్వజమెత్తారు. పాశ్చాత్య దేశాలకు చెందిన ప్రజాస్వామ్య రేటింగ్ సంస్థలు కపటత్వంతో వ్యవహరిస్తున్నాయన్న జైశంకర్ ఆరోపణతో నేను విభేదించడం లేదు. అవునూ, ప్రజాస్వామ్య నాణ్యత కు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు ఐరోపా, ఉత్తర అమెరికాలకు గల నైతిక అర్హత ఏమిటి? ఆ దేశాల విదేశాంగ విధానాలు, ఆర్థిక ప్రయోజనాలతో ముడి వడి ఉన్న కారణంగానే కాకుండా, అసలు ఆ పాశ్చాత్య ప్రజాస్వామ్యాల్లో పలు లోపాలు, లొసుగులు ఉన్నందున కూడా ఆ ప్రజాస్వామ్య రేటింగ్ సంస్థలతో మనం ఏకీభవించనవసరం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలలో నియంతృత్వ ప్రభుత్వాలు అధికారంలోకి రావడానికి ఆమెరికా అన్ని విధాల వత్తాసునివ్వలేదూ? అసలు ప్రజాస్వామ్య రేటింగ్‌ల విషయంలో ఫ్రీడమ్ హౌస్, వి–డెమ్‌ల నిర్ణయాలను ప్రామాణికమైనవి కావు. వాస్తవానికి ఈ రంగంలో అత్యుత్తమ ప్రమాణాలు అనేవే లేవు. ప్రజాస్వామ్యాన్ని గురించిన ఏ పరిమాణాత్మక కొలతలు లేదా వర్గీకరణలు అయినా అనివార్యంగా ఆత్మాశ్రయ పరమైనవి. బహిరంగంగా సవాల్ చేయదగ్గవి. అన్ని రేటింగ్ సంస్థలూ నిపుణులను ఆహ్వానిస్తాయి. వారు తమ సొంత విలువల ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకోవడం కద్దు. కనుక సంపూర్ణంగా నిష్పాక్షిక ప్రజాస్వామిక రేటింగ్ అనేది లేదు. ఉండదు. అయితే ఆత్మగతమైన నిర్ధారణలు తప్పనిసరిగా పక్షపాత వైఖరులతో ప్రభావితమయినవని భావించనవసరం లేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని నిందించేందుకే ఫ్రీడమ్ హౌస్, వి–డెమ్‌లు ప్రజాస్వామ్య రేటింగ్‌లను కనిపెట్ట లేదు. ఈ వాస్తవాన్ని జైశంకర్ విస్మరించకూడదు. ప్రపంచంలోని పలు దేశాల విషయంలో ఏటా ఈ రేటింగ్స్‌ను అవి ప్రకటిస్తూనే ఉన్నాయి. ఈ రెండు సంస్థలతో పాటు 'ది ఎకనామిస్ట్' ప్రచురించే 'డెమోక్రసీ ఇండెక్స్', ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ మొదలైన రేటింగ్స్ కూడా సుప్రసిద్ధమైనవి. వీటితో పాటు అమ్నెస్టీ ఇంటర్నేషనల్, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్ మొదలైనవి కూడా ప్రపంచ దేశాలలో ప్రజాస్వామ్య స్థాయి గురించి వార్షిక నివేదికలు ప్రచురిస్తాయి. ఈ నివేదికలన్నిటిలోనూ భారత్ స్థానం క్రమంగా తగ్గిపోతూ వస్తుందన్న వాస్తవం జైశంకర్‌కు తెలిసే ఉంటుంది. మానవ హక్కుల కమిషన్ల నివేదికలు భారత్ ను తీవ్రంగా అభిశంసిస్తూనే ఉన్నాయి. భారత్‌లోని వాస్తవాల గురించి తెలిసినవారికి ఆ నివేదికల నిర్ధారణలు విస్మయం కలిగించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని గురించిన పాశ్చాత్య ఉదార వాద అవగాహనకు అనుగుణంగా ఈ రేటింగ్స్ ఇవ్వడం జరుగుతుందనేది స్పష్టం. అవన్నీ భారత్‌కు వ్యతిరేకంగా పన్నిన ఒక మహాకుట్రలో భాగమని భావించడం సరికాదు. తన ప్రజాస్వామ్యానికి పాశ్చాత్య ప్రపంచం నుంచి ఆమోదం కోసం భారత్ ఎదురు చూడడం లేదని జై శంకర్ అన్నారు. అయితే వాస్తవాలు భిన్న సత్యాన్ని సూచిస్తున్నాయి. నరేంద్ర మోదీకి పూర్వం ఏ భారత ప్రధానమంత్రి కూడా తనపేరు ప్రతిష్ఠలను పెంపొందించుకునేందుకు దేశం వెలుపల మేళాలను నిర్వహించలేదు. డోనాల్డ్ ట్రంప్‌ను సంతృప్తిపరిచేందుకు నరేంద్ర మోదీ ప్రయత్నించినట్లుగా ఏ అమెరికా అధ్యక్షుని విషయంలో ఏ భారత ప్రభుత్వాధినేత కూడా అలా వ్యవహరించలేదు. వ్యాపార సౌలభ్యం సూచీలో భారత్ స్థానం పెరుగుదలను కూడా ఏదో ఒక గొప్ప విజయంగా భావించవలసిన అవసరముందా? మోదీ ప్రభుత్వ హయాంలో వలే ఏ భారత ప్రభుత్వమూ తన సొంత గణాంకాలను ఉపేక్షించి అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎమ్ఎఫ్) సంస్థ సమాచారానికి ప్రాధాన్యమివ్వడం జరగలేదు. వలసపాలననుంచి విముక్తమయిన అనంతరం ఏ భారత ప్రభుత్వం కూడా ప్రస్తుత ప్రభుత్వం వలే పాశ్చాత్య దేశాల ప్రశంసలు, సర్టిఫికెట్లకు ఆరాటపడలేదు.మరి ఆ రేటింగ్స్‌ను చిత్తశుద్ధితో ప్రయత్నించడమెలా?వాస్తవాలతో వాటిని తిప్పి కొట్టడమే. జై శంకర్‌కు ఒకే ఒక వాస్తవం అందుబాటులో ఉంది. భారత్‌లో ఎన్నికల ఫలితాలను ఓడిపోయిన రాజకీయ పక్షాలతో సహా ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు అనే సంపూర్ణ యథార్థాన్ని ఆయన ప్రతిభావంతంగా ఉపయోగించుకున్నారు. అయితే ఆ రేటింగ్స్ పై ఈ పిడిగుద్దు, అమెరికా ఓటర్లకు నరేంద్ర మోదీ సిఫారసు చేసిన నేత –ఇంకెవ్వరు డోనాల్డ్ ట్రంప్– ప్రతిష్ఠకు భంగకరంగా ఉందన్న వాస్తవాన్ని జైశంకర్ విస్మరించారు. ఎన్నికల ఫలితాలను ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారన్న విషయం ఓట్ల లెక్కింపు, కాదూ ఎన్నికల ప్రక్రియ సక్రమంగా అమలయిందన్న విషయాన్ని మాత్రమే రుజువు చేస్తుంది. అంతేగాని, భారతీయ సమాజంలో పౌర స్వేచ్ఛల పరిస్థితి క్షీణించిపోవడం లేదని, న్యాయవ్యవస్థతో సహా రాజ్యాంగ సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తిని కోల్పోవడం లేదని, పత్రికా స్వాతంత్ర్యం అంతకంతకూ హరించుకుపోవడం లేదని, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు పెరిగిపోవడం లేదని, భిన్నాభిప్రాయ వ్యక్తీకరణ నేరపూరిత చర్యగా భావించబడడం లేదని ఆ వాదన నిరూపించ లేదు. భారత్‌లో ఎన్నికలు చాల వరకు సక్రమంగా, స్వేచ్ఛగా జరుగుతున్నాయి. ఇందులో సందేహం లేదు. అయితే ఎన్నికలకు, ఎన్నికలకు మధ్య కాలంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందా? వర్ధిల్లడం లేదు కనుకనే భారత్ ను 'ఎలక్టోరల్ ఆటోక్రసీ' (ఎన్నికలు జరిగే నిరంకుశపాలనా వ్యవస్థ)గా పరిగణిస్తున్నారు. ప్రజాస్వామ్య నాణ్యతను నిర్ధారించేందుకు మరో ప్రత్యామ్నాయాన్ని అన్వేషించవలసివుంది. ప్రత్యామ్నాయ ప్రజాస్వామ్య రేటింగ్స్‌లను ప్రకటించేందుకు విదేశాంగ శాఖ ఒక స్వతంత్ర మేధో మండలికి సంపూర్ణ మద్దతు నివ్వనున్నట్టు వార్తలు వెలువడ్డాయి. మరో సందర్భంలో అయితే ఇది హర్షామోదాలను పొంది ఉండేది. ప్రస్తుత సందర్భంలో దీనిని స్వాగతించేవారు బహుశా ఎవరూ ఉండక పోవచ్చు. ఎందుకంటే ఆ మేధో మండలి ప్రతిపాదన కల్నల్ గడాఫీ 'గ్రీన్ బుక్'కు మరో రూపమేననిచెప్పవచ్చు. పాశ్చాత్య రాజనీతిని, ఆధిపత్యాన్ని గడాఫీ 'గ్రీన్ బుక్' శబ్దాడంబరంతో ప్రశ్నించింది. అంతకు మించి అదేమీ సాధించలేదు. భారతీయ ప్రజాస్వామ్య ప్రస్తుత పరిస్థితిని కప్పిపుచ్చేందుకు జైశంకర్ ప్రయత్నం మొరటుగా ఉంది. చక్రవర్తి నగ్నంగా ఉన్నాడు. ఎంత పదాడంబరమూ ఆయనకు వస్త్రాలను సమకూర్చలేవు సుమా!

# డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలి:ఎస్ఎఫ్ఐ

మంచిర్యాల టౌన్,మార్చి 21, ప్రజాపాలన:డిగ్రీ పరీక్షలు వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి తిరుపతి, కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ లు డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేద్రంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.సంవత్సరం గడచినా కరోనా వదిలి వెళ్లి పోలేదని పేర్కొన్నారు. నిబంధనలతో పాఠశాలలు ప్రారంభించినా విధ్యర్దుల కు , పాఠశాల సిబ్బందికి కరోనా లక్షణాలు బయట పడటం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలలో విధ్య బోధన సక్రమంగా అమలు చేయలేదని పేర్కొన్నారు. ఈలాంటి పరిస్థితి లలో పరిక్షలు నిర్వహించాలను కోవడం విద్యార్థులను మానసికంగా ఆందోళనలకు గురిచేయడమే నని పేర్కొన్నారు. సిలబస్ పూర్తి కాకుండానే పరీక్ష ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు,ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ప్రాక్టికల్స్ పరీక్షలు పేరుతో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇట్టి కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ,కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఫిబ్రవరిలో నిర్వహించినటువంటి డిగ్రీ థర్డ్ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అయోమయ స్థితిలో పడి మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27 న ప్రారంభమయ్యే డిగ్రీ థర్డ్ సెమ్, ఫిఫ్త్ సేమ్ పరీక్షలు రాసే అటువంటి విద్యార్థులు కూడా కరోనా బారిన పడడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు అందరూ ఒక వైపు ఇంటిదగ్గర మరోవైపు ఐసోలేషన్ కేంద్రంలో చికిత్స తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులకు నష్టం జరగకుండా ఈనెల 27న ప్రారంభమయ్యే డిగ్రీ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







## చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

సారంగాపూర్, మర్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలం ఒడ్డెరకాలని గ్రామంలో సర్పంచ్ పల్లపు వెంకటేష్ ఆధ్వర్యంలో అటవీ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అని అధికారులు పేర్కొన్నారు. చెట్ల ద్వారా ప్రాణ వాయువు లభిస్తాదని వాతావరణ కాలుష్యం నిర్మూలించి చెట్ల గాలి ద్వారా పరిసరాల్లో మానవ సఖల జీవరాసులను కాపాడడానికి ఆరోగ్యంగా ఉంచడానికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. చెట్లను నరకడం అగ్గిపెట్టడం వన్యప్రాణులను వేటడడం నిర్మూలించి తప్పకుండ చెట్లను పెంచండి వాటిని కాపాడండి అవి మనల్ని కాపాడుతాయని అటవీ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ మహేష్ ఉప సర్పంచ్ మాధవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్...



జగిత్యాల, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల మండలం తిమ్మాపూర్ గ్రామంలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించనున్న 20 డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 4.60 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులకు అందజేసి గ్రామంలో 15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణాలకు భూమిపూజ చేశారు. లక్ష్మీపూర్ గ్రామంలో రైతు వేదికను ఎమ్మెల్యే ప్రారభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగారాం గౌడ్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దామోదర్ రావు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు సందీప్ రావు మహిపాల్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షుడు దావా సురేష్ మండల్ పార్టీ అధ్యక్షుడు బాలముకుందాం సర్పంచ్ రమ్య ఎంపీటీసీ లక్ష్మీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి హరీష్ గ్రామశాఖ అధ్యక్షుడు రాజేష్ రాజేందర్ ఆది రెడ్డి మల్లేష్ శ్రీనివాస్ నవీన్ తదితరులు ఉన్నారు.

## దమ్మన్నపేట లో పోషణ పక్షం కార్యక్రమం

గొల్లపల్లి, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): ఈరోజు దమ్మన్నపేట గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో భాగంగా పోషణ పక్వాడా పోషణ పక్షము లో భాగంగా భర్తతో వంటకాలు చేపించి ఐరన్ తో కూడిన ఆకుకూరలు కూరగాయల పోషకాహారాలు గలవి గర్భిణీ సమయంలో తినిపించాలని ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పిస్తూ బిడ్డ ఎదుగుదలకు సరైన మార్గదర్శకాలు పాటించాలని అంగన్వాడి టీచరు సైండ్ల రజిత వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల మరియు ఆశ వర్కర్ జమున లత గర్భిణీ రిషిక మరియు పాదం వెంకటేష్,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాలొన్నారు.



## భవిష్యత్ తరాలకు వృక్ష సంపదను పెంపొందించాలి:ఎమ్మెల్యే సంజయ్ కుమార్




జగిత్యాల, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ గ్రామంలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ అధికారులు గ్రామస్తులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న తరాలకు కానుకగా అటవీ సంపదను కాపాడి పెంపొందించాలని పేర్కొన్నారు. మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం చేసిన చెట్లు నరికిన భవిష్యత్ లో ప్రపంచం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనుందని ఆక్సీజన్ ను కొనుగోలు చేసే పరిస్థితి తెచ్చుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని నాటిన మొక్కలు సంరక్షించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి హరితహారం ద్వారా విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టగా విజయవంతమై ప్రతి పల్లె పచ్చదనంతో కళకళలాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జడ్పీటిసి సంగెపు మహేష్ జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావు ఎంపీటిసిలు మల్లారెడ్డి శ్రీనివాస్ సర్పంచులు గోడిసెల గంగాధర్ ప్రభాకర్ తిరుపతి లక్ష్మణ్ రావు ఉప సర్పంచ్ లు నారాయణ శేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేశం నాయకులు టక్కురు మల్లేశం ఎల్ల రాజన్న ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి : నేడు జరిగే మండల కేంద్రంలో సాయి గణేష్ పంక్షన్ హాల్ లో ఉదయం10:30 కి సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేముల మహేందర్, మండల కార్యదర్శి మద్దెల రాజయ్య లు కోరారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుంచి సిపిఎం జన చైతన్య పాదయాత్ర రామన్నపేటలో ప్రారంభం అవుతుందని.దాని జయప్రదం కోరుతూ 22వ తేదీన మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి మండల పరిధిలోని




శాఖా కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పాదయాత్ర మండలంలోని 18 గ్రామాల్లో 3 రోజులపాటు పర్యటించి అనేక సమస్యలను గుర్తిస్తుందని తెలిపారు. పాదయాత్ర జయప్రదం కోసం జరిగే ఈ సమావేశానికి సకాలంలో అందరూ హాజరై జయప్రదంచేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిర్పంగి స్వామి, పట్టణ కార్యదర్శి కూర శ్రీనివాస్,మండల కమిటి సభ్యులు కందాడి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వూట్కూరి అశోక్ రెడ్డి స్మారకార్థం ఉచిత దంత వైద్య శిభిరం నిర్వహణ

గొల్లపల్లి, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): గొల్లపల్లి మండలం రాఘావపట్నం గ్రామంలో స్వర్గీయ వూట్కూరి అశోక్ రెడ్డి సీనియర్ బీజేపీ రాష్ట్ర నాయుడు న్యాయవాది స్మారకార్థంగా భార్య వూట్కురి సునందరెడ్డి మాజీ సర్పంచ్ కుమారుడు క్రాంతికుమార్ రెడ్డిల అధ్వర్యంలో రాఘవపట్నం గ్రామంలో ఆదివారం ఉదయం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత దంత వైద్య శిభిరము నిర్వహించడం జరిగింది. గ్రామంలో దంత సమస్యలతో బాధ పడుతున్న గ్రామ ప్రజలకు గాయత్రి సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల జగిత్యాలవారి సౌజన్యంతో డా.యస్ రాజేందర్ గౌడ్ ఎం.డీ.ఎస్ డా. జి గాయత్రి బీ.డీ.ఏస్.లచే ప్రజలకు ఉచితంగా




వైద్యపరీక్షలు మరియు ఉచితమందులు అందించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య ఎంపీటీసీ సింగిరెడ్డి మధుకర్ రెడ్డి మరియు శ్రీపతుల గంగారాం బుర్ర తిరుపతి గౌడ్ ముంబాయి కాసారపు ప్రవీణ్ గౌడ్ అనసూరి చరణ్ ముప్పిడి శ్రీనివాస్ అంకం రామదాసు కాసాని గంగాధర్ కాశ శ్రీ శైలం చిట్యాల శ్రీకాంత్ శ్రీపతుల శంకరయ్య బుర్ర ఆంజనేయులు గౌడ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయ నిధి కొండంత అండ



బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజాపాలన: పేదలకు కొండంత అండగా సీఎం సహాయ నిధి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో దేవ అనారోగ్యంతో బాధపడుతున్న అత్యవసరం చికిత్సకోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి చెప్పారు. ఈ విషయం తెలుసుకొని వెంబడే స్పందించిన మంత్రి సీఎం సహాయనిధి వెంటనే శాంక్షన్ చేయించారు. ఆ డివిజన్లో న్యూ బృందావన్ కాలనీ దగ్గర్లో ఉన్న కే. దేవదాస్ తండ్రి జంగయ్య, శ్రీనగర్ కాలనీ లేనిన్ నగర్ వాస్తవ్యుడైన అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆస్పత్రి చికిత్సకు కొరకు సీఎం సహాయనిధి ఎల్ ఓ సి లక్ష రూపాయల చెక్కు ను వెంటనే శాంక్షన్ చేయించడం అదేవిధంగా అనారోగ్యంతో బాధ పడుతున్న దేవ దాస్ కు చెక్కును అందజేశారు. దేవదాసు సబితమ్మ కు మనస్ఫూర్తిగా ఆనందభాష్పాలతో ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎం పి టి సి జటావత్ శ్రీనివాస్ నాయక్, కార్పొరేషన్ కార్పొరేటర్స్ జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, పి. రాజ్ కుమార్, మోహన్ నాయక్, కాలనీవాసులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి గర్భిణులు,విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికహరమైన ఆహారం తీసుకోవాలని సర్పంచ్ కీసర రాంరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా అంగన్వాడీ టీచర్లు కీసర ప్రేమలత,రజిని,సరిత ల ఆధ్వర్యంలో గర్భిణీలు,విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి పోషకాహారం,పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ,ఉపసర్పంచ్ వినోద,అంగన్వాడీ ఆయాలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా గెలుపుకు సంబరాలు



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ప్రజా పాలన ప్రతినిధి : మండల కేంద్రంలో వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపుకు నెల్లికుదురు మండల నాయకులు పార్టీ ప్రెసిడెంట్ పరపాటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచాలు అంబేద్కర్ సెంటర్ వద్ద పేల్చి అనంతరం స్వీట్ పంపిణీ చేసి గెలుపు సంబరాలు చేసుకోవడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు పట్టభద్రులు గుర్తించారని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తూ నెల్లికుదురు మండల పార్టీ నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ జిల్లా నాయకులు భూక్యా బాలాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని పట్టభద్రులకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## పల్లా.. గెలుపుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

### తెరాస యూత్ నాయకులు. చిర్ర యాకాంతం గౌడ్

మహుబబాబాద్ జిల్లా నెల్లికుదురు (ప్రజా పాలన ):మండలకేంద్రంలోని తెరాస పార్టీ భవన్లో తెరాస డివిజన్ యూత్ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ మండల యూత్ నాయకులతో కలిసిఆదివారం విజయోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలే ఈరోజు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని గెలిపించాయని,మరియు గ్రాడ్యుయేట్స్ ఉద్యోగ మేధావి వర్గం అందరు తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు కేసీర్ మాత్రమే నాయకుడనే నమ్మకంతో ఓటు వేసి తెలంగాణలోని రెండు ఎం ఎల్ సి స్థానాలను గెలిపించిన వారందరికీ. కృతజ్ఞతలు తెలిపారు, ఈకార్యక్రమంలో మండలతెరాస యూత్ నాయకులు పాల్గొన్నారు



# క్రీడలతో మానసిక ఉల్లాసం

### జడ్పీ చైర్పర్సన్ సునీతా రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 21 ( ప్రజా పాలన ) : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ సునీత రెడ్డి తెలిపారు. ఆదివారం ఆదివారం -విద్యార్థులు, యువకులు క్రీడలపై దృష్టి సారించాలి. ఆదివారం జిల్లా పరిధిలోని బషీరాబాద్ లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో పిల్లలు ఫోన్లలో గేమ్స్ ఆడడానికి అలవాటుపడి బయట గ్రౌండ్ కి వెళ్లి ఆటలు ఆడడం మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కదలకుండా ఒకే దగ్గర కూర్చోవడం వలన ఊబకాయం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ఆడుకోడానికి అమయం కేటాయించాలని హితవు పలికారు. యువతీ యువకులు క్రీడలపట్ల దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని గుర్తు చేశారు. యువత ఆసక్తిని అనుసరించి ఇలాంటి టోర్నీలు నిర్వహించడానికి మా సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలుపొందిన వారు సంబరాలు చేసుకుంటే ఓడిన ఆటగాళ్లు నిరుత్సాహపడకుండా ఒక పాఠంగా మలుచుకోవాలని సూచించారు. ప్రతి ఆటగాడు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని పేర్కొన్నారు. యువకులు గ్రామాల అభివృద్ధి లోను భాగస్వాములు కావాలని సూచించారు. నెలలో ఒకరోజు ఏ ఊరి యువకులు ఆ ఊరిలో శ్రమదానం చేయాలని కోరారు. మున్ముందు మరిన్ని టోర్నీలు నిర్వ హించి యువతను ప్రోత్సహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలకు కూడా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.




## ఘనంగా వివాహా వార్షికోత్సవ వేడుక

మధిర, మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి : మధిర స్విమ్మర్స్ అశోషియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి గారి ఆధ్వర్యంలో అశోషియేషన్ ఉపాధ్యక్షులు మరియు వాసవి క్లబ్ యూత్ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ గారు వైవాహిక జీవితంలో మరో వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ ని తినిపించి తోటి స్విమ్మర్స్ అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణరావు, వెలివెల శ్రీధర్, జంగా శ్రీనివాసరెడ్డి , మేళం శ్రీనివాస యాదవ్, సంతోష్ కుమార్, హనుమ, తిరుపతిరెడ్డి, చావా అప్పారావు, %వా%.అప్పారావు, చౌదరయ్య, ఆదాం, శ్యామ్, శ్రీను, సైదులు మరియు స్విమ్మర్స్ పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం




మధిర మార్చి ప్రజా పాలన ప్రతినిధి21 : మధిర పట్టణంలో చెట్ల ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించిన ఫారెస్ట్ సిబ్బంది. అడవుల పరిరక్షణ ఆవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో, జనంలో చైతన్యం రావాలని మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యంమని ఫారెస్ట్ సిబ్బంది అవగాహన కల్పిస్తూ..పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో మధిర పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సీతారామారావు, సెక్షన్ అధికారులు కొండా రెడ్డి, సురేష్ మరియు బీట్ అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన హైకోర్టు జడ్జి శ్రీదేవి



జన్నారం మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయ అటవి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి బి శ్రీదేవి మొక్కను నాటారు. జన్నారం అటవీ రేంజ్ పరిధిలోని పైడిపల్లి బీటెక్లో %ఎఅంశీ% అనుకుంట లో మొక్కలు నాటారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు కూడా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ మాధవరావు ఎఫ్ ఆర్ ఓ వెంకటేశ్వర్లు ఎఫ్ ఎస్ ఓ లు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ అభివృద్ధి కార్యక్రమాలే టీఆర్ఎస్ ని గెలిపించాయి



మధిర మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రాష్ట్రంలో జరిగిన రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు ఆదివారం స్థానిక టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం నల్లగొండ వరంగల్ స్థానంలో టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానంలో టిఆర్ఎస్ అభ్యర్థి వాణి దేవి విజయం పట్ల ఆయన హర్షం చేశారు. ఉద్యోగులు, పట్టభద్రులు, నిరుద్యోగులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన తప్పుడు ఆరోపణలను పట్టబద్రులు నమ్మ లేదన్నారు. బడ్జెట్లో స్థానిక సంస్థలకు 500 కోట్లు కేటాయించారని అదే విధంగా వ్యవసాయ రంగానికి సాగునీటి రంగానికి దళితుల అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించారన్నారు. తెలంగాణాను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని వారు తెలిపారు. పట్టభద్రులు ఎన్నికల్లో నాలుగు నెలలుగా పని చేసిన కార్యకర్తలకు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి రంగారావు పట్టణ ఇంచార్జి కనుమూరి వెంకటేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మధిర సొసైటీ అధ్యక్షులు బిక్కి ప్రసాద్ అరిగె శ్రీను కౌన్సిలర్లు వై వి అప్పారావు జిల్లా నాయకులు కరివేద సుధాకర్, మొండితోక జయాకర్ వంకాయలపాటి నాగేశ్వరావు దొడ్డ మురళి పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం



జన్నారం, మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో గల్ఫ్ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఉమెన్ శాఖ అధ్యక్షులు పెంచల రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గల్ఫ్ కార్మికుల పై చూపిన చిన్న చూపును పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. రూపాయలు 500 కోట్లు గల్ఫ్ సంక్షేమ సమితి కి కేటాయించాలని డిమాండ్ చేశారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం



మధిర మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి : ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామంలో ఊటుకూరు వసంత భర్త పేరు ప్రవీణ్ వయస్సు 22 సంవత్సరాలు ఈరోజు ఉదయం పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం ఇవ్వగా మధిర వన్ జీరో ఎయిట్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లంక సురేష్ పైలెట్ రాజు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పురిటి నొప్పులతో బాధపడుతున్న వసంతని అంబులెన్స్ లోకి ఎక్కించుకొని ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో వసంత నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లంక సురేష్ అంబులెన్స్ లో వసంత కు సుఖప్రసవం చేసి తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. వసంత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మెరుగైన వైద్యం కోసం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. వసంత యొక్క బంధువులు మరియు హాస్పిటల్ సిబ్బంది, 108 సిబ్బందిని అభినందించారు.

## మంగేల గ్రామంలో పోషన్ పక్వాడ ప్రోగ్రాం అవగాహన సదస్సు...



బీరుపూర్, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి):?బీరుపూర్ మండలం మంగేల గ్రామంలో పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటావార్పు తీసుకోవలసిన పౌష్టికాహారం పోషక విలువలు పిల్లల సంరక్షణ తల్లులు పిల్లలను పెంచే విధానం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బలుమురి లక్ష్మణ్ రావు సర్పంచ్ సుంచు శారదనరేందర్ అంగన్వాడీ టీచర్ సుమలత ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కబ్జాపై అసెంబ్లీలో ప్రస్తావించడం పై హర్షం



జన్నారం మార్చి 21 ప్రజా పాలన మండలంలోని పొంకల్ పట్టణంలోని ఊర చెరువు ఆక్రమణలకు గురవుతుందని అసెంబ్లీలో ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ ప్రస్తావించడంపై టిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పొంకల్ పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ఎం ఎల్ సి రెండు స్థానాలను కూడా టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునేందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసి డైరెక్టర్ ఎం ఏ రజాక్ మండల బీసీ కమిటీ అధ్యక్షులు తోకల సురేష్ ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్ భాస్కర్ గౌడ్ దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'బార్'ఎన్నికల బరిలోనే ఉన్నా: కావూరి రమేష్



మధిర మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధిఈ నెల 26న జరగనున్న మధిర బార్ అసోసియేషన్ ఎన్నికల్లో లో అధ్యక్ష స్థానానికి తాను బరిలో ఉన్నట్లు సీనియర్ న్యాయవాది కావూరి రమేష్ పేర్కొన్నారు కాగా కేవలం అధ్యక్ష పదవికి మాత్రమే జరగనున్న ఎన్నిక ప్రక్రియ లో కావూరి రమేష్ తో పాటు బొజెడ్ల పుల్లారావు భైరవభట్ల శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. అధ్యక్ష స్థానం కోసం సీనియర్ న్యాయవాదులు పోటీ పడుతుండడంతో ప్రచారం రసవత్తరంగా మారింది


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## పల్లా విజయం పట్ల సంబరాలు



మధిర మార్చి 20 ప్రజా పాలన ప్రతినిధి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించడం పట్ల మధిరలో టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మధిర మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రావూరు శ్రీనివాస రావు టిఆర్ఎస్ మండల పట్టణ బాధ్యులు కనుమూరు వెంకటేశ్వరరావు అరిగె శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అప్పారావు కౌన్సిలర్లు %జుఎమ్శ్రీ%, రాఘవరావు, ప్యారి ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు బిక్కీ కృష్ణ ప్రసాద్ కరివేద సుధాకర్ మర్లపాడు సొసైటీ చైర్మన్ కటికల సీతారామిరెడ్డి శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు రామాలయం చైర్మన్ దొడ్డ మురళీకృష్ణ వినాయకుడి గుడి చైర్మన్ మిరియాల సీతారామయ్య పల్లపోతు ప్రసాదరావు, పరిశ శ్రీనివాసరావు, జేవీ రెడ్డి, క్రిష్ణ నాయక్, ఆవుల రామకృష్ణ, చావా వేణు, కూన నరేందర్ రెడ్డి, టీవీ రెడ్డి, అబ్బూరి రామన్ తదితరులు పాల్గొన్నారు



## రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి, మార్చి21 (ప్రజాపాలన ప్రతినిధి) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ శభరి గార్డెన్ ప్రక్కన రిక్వెస్ట్ బస్ స్టాప్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణా గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కోసం రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, ఉప్పల్ డిపో మేనేజర్ వెంకట రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బొడిగే రాందాస్ గౌడ్, షేక్ ఇర్ఫాన్, నాయకులు బొడిగే కృష్ణ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

:న్యాయవాది బాజి సాహెబ్



ప్రజాపాలన ప్రతినిధి : భారత దేశ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని న్యాయవాది షేక్.బాజి సాహెబ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయ సేవా కార్యక్రమాల ద్వారా చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తోందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు న్యాయ శాఖ ఆధ్వర్యంలో పలు రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.అలాంటి కార్యక్రమాల ద్వారా లక్ష్యం నెరవేరుతుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న గా మారిందన్నారు. ఏదో నూటికి ఒక్కరో ఇద్దరో అవగాహన చేసుకుంటున్నారు. దీని వల్ల బాధితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమయం ,ధనం వృధా అవుతుంది.లేని పోనీ భయాలు పెట్టి కొన్ని వ్యవస్థలు బాధితుల వద్ద నుంచి డబ్బు గుంజుకుంటున్నాయని విమర్శించారు. దీనిలో అగ్ర భాగం తొలి దశలోనే జరుగుతుందని బాధితుల కష్టార్జితాన్ని రక్తంలా పిండుకుంటున్నారని పలువురు వ్యధ చెందుతున్నారు. కోట్లాది మంది అమాయకులు పలు రకాల కేసుల్లో కేవలం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు అటు జైళ్లల్లో ఇటు పోలీస్ స్టేషన్ లలో ఆర్థిక సామాజిక బాధలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. కేవలం డబ్బు కోసం అమాయకులైన బాధితుల్ని పీల్చి పిప్పి చేస్తున్న వ్యవస్థల నుంచి కాపాడాలంటే విద్యార్థి దశ నుంచే భారతీయ న్యాయ శాస్త్రం ఒక సబ్జెక్ట్ గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నేటి సమాజంలో పెరిగిపోతున్న అక్రమాలకు చెక్ పెట్టాలంటే ప్రతి పౌరుడు పూర్తి స్థాయిలో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. అలాంటప్పుడు తప్పుడు కేసులుండవు .ప్రశ్నించే తత్వం వస్తుంది. ప్రజా సేవ చేయాల్సిన కొందరు అధికారులు , నాయకులు పెత్తనం చేస్తు న్నారని గుర్తు చేశారు. ప్రజలను కేసుల పేరుతో భయ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. దీనికి కొంత కారణం ప్రజల్లో ఉన్న స్వార్ధం కూడా కావొచ్చు.స్వంత స్వార్ధాన్ని కొంత మాని సమాజానికి దేశానికి ప్రజలకు మంచి చేయాలంటే ఒక్కటే మార్గం విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే న్యాయ శాస్త్ర పాఠాలు ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని వెల్లడించారు .అలా ప్రవేశ పెట్టేలా ప్రజలు ఒక డిమాండ్ ను తెరపైకి తేవాల్సిన అవసరం ఉత్పన్నమైందని చెప్పారు. మంచి భారతం కోసం పోరాడే వారు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తారా? లేదా?



**పెనుగంచిప్రోలు, మార్చి 21( ప్రజా పాలన ప్రతినిధి) :** గ్రామంలోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో నూతన పా లక మండలి ఏర్పాటు చేస్తారా లేదా అని ప్రజలు ఉ త్కంఠగా ఎదురు చూస్తున్నారు, గత సంవత్సరం న వంబర్ నెలలో పాత ట్రస్ట్ బోర్డు రద్దు అయినది, ఆ తర్వాత చాలామంది నాయకులు ట్రస్ట్ బోర్డు చేజి క్కించుకోవడానికి చాలా ప్రయత్నాలు చేయగా, జ గ్గయ్యపేట శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను మండలంలోని సీనియర్ నాయకులైన ఇంజం కేశవరావు కి చైర్మన్ పదవి ఖ రారైనట్లు వెల్లడించారు, కానీ బోర్డు ఏర్పాటు అయ్యే సరికి గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూలు వచ్చి ఎ న్నికల కోడ్ అమలులోకి వచ్చింది, దీని కారణంగానే మొన్న జరిగినటువంటి శ్రీ తిరుపతమ్మ పెద్ద తిరునా ళ్ళ కళ్యాణ మహోత్సవం లో పాలకమండలి లేకుం డానే దేవస్థానం వారు కళ్యాణాన్ని నిర్వహించారు, కాగా ఇప్పుడు ఎన్నికల కోడ్ ను రద్దు చేస్తూ ఎన్నికల కమిషనర్ జీవో విడుదల చేశారు, ఈ నెలలో జరిగే టటువంటి శ్రీ తిరుపతమ్మ చిన్న తిరణాల మహో త్సవానికి అయినా అమ్మవారి దేవస్థానం పాలక మండలి ఏర్పాటు చేస్తారా?,ఈ చిన్న తిరునాళ్ల మహోత్స వం అయిపోయినది అంటే మరలా సంవత్సరం వర కు దేవస్థానం లో ఇంత పెద్ద జాతర అనేది ఉండదు కావున ఇప్పటికైనా ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేస్తారా?లేదా? అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## రహదారి మరమ్మత్తులెప్పుడో?



**పెనుగంచిప్రోలు, మార్చ్ 21 (ప్రజా పాలన ప్రతినిధి) :** మండల పరిధిలోఅనిగండ్లపాడు గ్రామం నుంచి పెనుగంచిప్రోలు గ్రామం వెళ్లే రహదారి గుంతలతో అస్తవ్యస్తంగా త యారైంది, ఆ దారిలో చాలా ప్రమాదాలు జరిగి ఇప్ప టికే వాహనచోదకులు చాలా ఇబంది పడుతున్నారు, పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తి రునాళ్ల మహోత్సవంలో ప్రధమ ఘట్టం అయినా పు ట్టింటి పసుపు కుంకుమ బండ్లు ఏప్రిల్1 తారీకున జరుగుతుంది, అంత జాతరలో రాత్రి సమయంలో ఈ రహదారిలో ఏమైనా ప్రమాదాలు జరుగు తాయి ఏమోనని గ్రామ ప్రజలు భయాందోళనకు గుర వుతు న్నారు, ఆర్. అండ్.బి శాఖవారు ఇప్పటికైనా ఈ ర హదారి మరమ్మతులు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుం టున్నారు.

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల యూనిట్‌ని సందర్శించిన రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి





**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి:** ఒక మహిళ చే నడుపబడుతున్న స్థానిక సత్తెనపల్లి రోడ్డు లో గల రోడ్డు సేఫ్టీ యన్. జి. సంస్థ,సూక్ష్మ చిన్న మరియూ మధ్య తరహా సంస్థల యూనిట్ (%మీవీజు% )క్రింద ట్రాన్స్పోర్ట్ వాహనాల డ్రైవర్ల కు ఇచ్చే శిక్షణ కోసమే రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్ పేరుతో భారత ప్రభుత్వం నితిన్ గడ్కరీ గారి సారధ్యంలో పనిచేసే మినిస్ట్రీ ఆఫ్ యమ్. యస్. యమ్. ఈ లో UDYAM-AP-04-0002410 గా నమోదు చేసుకుని సంబంధిత పర్మిషన్ కొరకు గుంటూరు డెప్యూటీ ట్రాన్స్పోర్ట్ అధికారి కార్యాలయంలో సంబంధిత ఫీజు చెల్లించి అర్జీ పెట్టిన పిదప నరసరావుపేట రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారి యమ్. యస్. యమ్. ఈ యూనిట్ ని పరిశీలించారు. మోటారు వాహనాల చట్టం 1989 ప్రకారం రూల్ 24 ప్రకారం యమ్. యస్. యమ్. ఈ యూనిట్ లో అందుబాటులో ఉన్న అన్ని అంశాలను గుర్తించారు. ఈ సందర్భంగా యమ్. యస్. యమ్. ఈ యూనిట్ ప్రతినిధి ఆర్ .కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ మేము 2014 లో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ స్థాపించాము అని, మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు మహిళా ఎంట్రప్రెనురస్ ని ప్రోత్సాహం ఇస్తున్న సందర్భంగా మన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి గారి ఆలోచనల లో భాగంగా లోకల్ యమ్. యస్. యమ్. ఈ యూనిట్ల ప్రోత్సాహకాలలో భాగంగా మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ భారత ప్రభుత్వం మినిస్టరీ ఆఫ్ యమ్. యస్. యమ్. ఈ లో UDYAM-AP-04-0002410 గా నమోదు చేసుకోవడం జరిగింది అని,ఈ రాష్ట్రంలో రాబోయే కాలంలో అనేక రంగాల్లోపెద్ద ఎత్తున అనేక యమ్. యస్. యమ్. ఈ యూనిట్ల స్థాపన జరుగుతుంది అని దీనివల్ల ముఖ్యంగా యువ పారిశ్రామిక వేత్తలు రావడానికి అవకాశం ఉందని, ముఖ్యంగా స్వయం ఉపాధి కలిపించే యమ్. యస్. యమ్. ఈ యూనిట్స్ రావాలి అని ఇటువంటి యూనిట్స్ కి ప్రోత్సాహం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా ముందు ఉంటుంది అని మా యమ్. యస్. యమ్. ఈ యూనిట్ తరుపున మేకపాటి గౌతమ్ రెడ్డి కి ధన్యవాదాలు అని తెలిపారు.

## పేదరికంలో పుట్టినవాడిని.... కష్టం విలువ తెలిసిన వాడిని.. కాబట్టే సాయం చేశా....!



- ప్రతిభ గల విద్యార్థికి చేయూత నిచ్చిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు.
- ఇంజనీరింగ్ విద్యార్థికి 55వేల విలువ చేసే ల్యాప్ టాప్ అందజేత..

**నరసరావుపేట. ప్రజాపాలన ప్రతినిధి :** నరసరావుపేట పట్టణం లో నివాసముంటు మలినేని పెరుమాళ్ ఇంజనీరింగ్ కళాశాల లో 4వ సంవత్సరం ఇంజనీరింగ్ విద్య ను అభ్యసిస్తున్న ఎం శివ శంకర్ అనే ప్రతిభగల విద్యార్థికి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు 55000 రూపాయలు విలువ చేసే ల్యాప్ టాప్ ను విద్యార్థికి అందజేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతిభగల పేద విద్యార్థికి సాయం చేయటం పట్ల పలువురు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అభినందిస్తున్నారు. సాటి వారు కష్టాల్లో ఉన్నారని తెలిసి కూడా ముఖం చాటేస్తున్న ఈ రోజుల్లో ఏ అనుబంధము లేని విద్యార్థికి ఇంజనీరింగ్ విద్యలో ఉపయోగించుకునేందుకు ల్యాప్ టాప్ అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తెలిసిన వారి ద్వారా డాక్టర్ అరవింద బాబు ను సంప్రదించగా ఆయన సుముఖత వ్యక్తం చేసి వెంటనే సొంత నిధులతో లాప్ టాప్ ను కొనుగోలు చేసి తల్లిదండ్రులు సమక్షంలో శంకర్ కు అందజేశారు అంతేకాకుండా ఇటీవల ఎంతోమంది పేదలకు, క్రీడాకారులకు, ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు, ఉన్నత చదువుల కోసం ఇతర దేశాల కు వెళ్ళే వారికి అవసరమైన ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు అందజేసి తన మానవత్వాన్ని చాటిన మంచి మనిషిగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను కూడా నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలు చవిచూసి విద్యనభ్యసించి ఇంతటి వాడిని అయ్యానని ఆ కష్టం తనకు తెలుసు కాబట్టే సాయం చేయాలనే సంకల్పం తన మనసుకు వచ్చిందని తెలిపారు. తన కుమారుడు ఆదిత్య కుమార్తె అమూల్య ఇద్దరు కూడా సేవా భావంతో ఉంటూ ఎంతోమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. చిన్నతనంలో తన ఎదుగుదలకు ఎంతో మంది సహాయ సహకారాలు అందించారని అది ఎప్పటికీ మరువలేని చెప్పారు. ఎవరైనా పేదరికంలో ఉండి ప్రతిభగల విద్యార్థులు చదువుకుంటామంటే అలాంటి వారికి తానెప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు.

## ప్రముఖ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు



**విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి:** ప్రముఖ సైకాలజిస్ట్ గంపా నాగేశ్వరరావు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడ లో మెంటర్ మరియు ట్రైనర్ కదం కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కార్యాలయం నందు' పబ్లిక్ స్పీకింగ్ మరియు లైఫ్ స్కిల్స్'అంశం పై ఒకరోజు ఉచిత అవగాహన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం లో ఉత్సాహవంతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విచ్చేసిన ఔత్సాహికులు కార్యక్రమ అనంతరం ఉదయం నుండి సాయంత్రం వరకు అనేక మోటివేషనల్ విషయాలు మరియు జీవితంలో సమాజానికి ఉపయోగపడే రకరకాల విషయాలపై విచ్చేసిన ట్రైనర్ లు అవగాహన కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు.ఇలాంటి కార్యక్రమాలు మరల మరల ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం ఇప్పుడు ఉన్న సమాజానికి, విధ్యార్థినీ విధ్యార్థులకు ప్రతి ఒక్కరికి అత్యవసరం అని విచ్చేసిన ఔత్సాహికులు కోరడం జరిగింది. ట్రైనర్స్ కదం కృష్ణమూర్తి, సి హెచ్ వెంకట్, నాగ రాజశేఖర్, వాసు, సూర్య ప్రకాష్, లలిత శ్రీ, దుర్గా భవాని, వన దుర్గా తదితరులు పబ్లిక్ స్పీకింగ్, లైఫ్ స్కిల్స్ పై అవగాహన కల్పించడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ఈ విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం ఫౌండర్ మాకు కల్పించిన వరంగా భావిస్తున్నామని గంపా నాగేశ్వరరావు సేవలను కొనియాడారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెనుగంచిప్రోలు, మార్చ్ 21 (ప్రజాపాలన ప్రతినిధి) :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత తిరు పతమ్మ అమ్మవారి దర్శనానికి ఈరోజు పోటెత్తిన భ క్తులు, ఈరోజు ఆదివారం కావడం వల్ల ఖమ్మం, న ల్గొండ, సూర్యాపేట, గుంటూరు, కృష్ణా జిల్లాల భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు, దేవస్థానం సిబ్బంది భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కలుగజేశారు.

## కొండపల్లి షా బుఖారి దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే మొండితోక



**కొండపల్లి,ప్రజాపాలన ప్రతినిధి:** మున్సిపాలిటీ పరిధిలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం షాబుఖారి దర్గా ప్రాంగణాన్ని ఆదివారంనాడు నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాబా వారికి ప్రత్యేక చాదర్ ను సమర్పించారు.సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా ఎమ్మెల్యే ను సాదరంగా ఆహ్వానించి, బాబా గారి సందర్శనలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు మాట్లాడుతూ హజ్రత్ సయ్యద్ షాబుఖారి దర్గా తనకు సెంటిమెంట్ అని తాను ఎమ్మెల్యేగా కాక ముందు ఒక సారి సందర్శించానని, ఎమ్మెల్యే అయిన తర్వాత వచ్చి మొక్కు తీర్చుకున్నని, అదేవిధంగా ఏదైనా కార్యక్రమం చేసే ముందు ఇక్కడికి వస్తానని కార్యక్రమం విజయవంతం అయిన తర్వాత వచ్చి మొక్కు తీర్చుకోవడం తనకు అలవాటుగా మారిందని, ఇక్కడి ప్రశాంత వాతావరణం , మరియు నిత్యం చేసే అన్నదాన కార్యక్రమం చాలా గొప్ప విషయమని, స్వయంగా పేదలకు అన్నదానం సమర్పించడం సంతృప్తికరంగా ఉందని తెలిపారు. అనంతరం సూఫీ మత గురువు బాబా ఎమ్మెల్యేను ఇస్లాం సాంప్రదాయ పద్ధతిలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నందిగామ మైనార్టీ నాయకులు రజ్వి ఇతర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## 6వ డివిజన్ కార్పొరేటర్ విజయోత్సవ యాత్ర



**విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి::** తూర్పు నియోజకవర్గంలోని 6వ డివిజన్ వైయస్సార్సీపి కార్పొరేటర్ గెలుపొందిన వియ్యపు అమర్నాథ్ తాను గెలిపించిన డివిజన్ ప్రజలకు మొగల్రాజపురం గుమ్మడి వారి వీధి, ఆర్సీఎం చర్చి రోడ్డు, శివాలయం సెంటర్ మొదలుకొని పలు వీధుల్లో ధన్యవాదాలు తెలుపుతూ విజయోత్సవ యాత్ర ఆదివారం సాగించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు వైయస్సార్ సిపి పార్టీ, తనపై నమ్మకంతో తనను గెలిపించినం దుకు, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, డివిజన్ అభివృద్ధికి, మోడల్ డివిజన్ తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని, నా గెలుపు కి సహకరించిన తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దేవినేని అవినాష్ , రాష్ట్ర నాయకు లు కడియాల బుచ్చిబాబు,6,వ డివిజన్ నాయకులు వేగే వెంకటేశ్వరరావు(చంటి) మరియూ తదితర డివిజన్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపినారు

# 'ఆదిపురుష్' బడ్జెట్ లో 60 శాతం దానికోసమేనట!

బాలీవుడ్ లో ప్రభాస్ చేస్తున్న మొదటి సినిమా ఆదిపురుష్. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్నాడు. రాముడిగా ప్రభాస్ నటిస్తున్న ఈ సినిమాలో సీత పాత్రను కృతి సనన్ చేస్తున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చేసింది. ఇక రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నాడు. భారీ స్టార్ కాస్టింగ్ ఉన్న ఈ సినిమాను 500 కోట్లకు పై చిలుకు బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా మేకింగ్ విషయంలో ఎక్కడ కూడా రాజీ పడకుండా అద్భుతమైన విజువల్ వండర్ గా హాలీవుడ్ స్టార్స్ కూడా ఆశ్చర్యపడేలా ఈ సినిమాను రూపొందించే ఉద్దేశ్యంతో కేవలం విజువల్ ఎఫెక్ట్స్ కోసం 300 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లుగా బాలీవుడ్ వర్గాల వారు అంటున్నారు. హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన విజువల్ ఎఫెక్ట్ ఎక్స్ పర్ట్స్ ను ఈ సినిమా కోసం వర్క్ చేయిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మోషన్ క్యాప్చర్ తో పాటు అనేక రకాలుగా ఈ సినిమా కోసం విజువల్ ఎఫెక్ట్స్ ను వాడబోతున్నారు. అద్భుతమైన విజువల్ వండర్ గా సినిమా ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు దర్శకుడు సినిమా బడ్జెట్ లో ఏకంగా 60 శాతంకు పైగానే విజువల్ ఎఫెక్ట్స్ కోసం ఖర్చు చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. వచ్చే ఏడాదిలో రాబోతున్న ఈ సినిమా టార్గెట్ వెయ్యి కోట్లకు పైగానే అంటూ ఇప్పటి నుండే ప్రభాస్ అభిమానులు నమ్మకం పెట్టుకుని వెయిట్ చేస్తున్నారు.




# రామ్ చరణ్- రవితేజ మల్టీస్టారర్?



మాస్ మహారాజా రవితేజ. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్ లో మల్టీస్టారర్ తెరకెక్కనుందా? అంటే అవుననే సమాచారం. ఈ క్రేజీ కలయికలో ఒక భారీ ప్రాజెక్ట్ కి రంగం సిద్ధమవుతోంది. 2019 సూపర్ హిట్ మలయాళ చిత్రం డ్రైవింగ్ లైసెన్స్ తెలుగు రీమేక్ లో కలిసి నటిస్తారని సమాచారం. గత ఏడాది డ్రైవింగ్ లైసెన్స్ తెలుగు రీమేక్ హక్కులను సొంతం చేసుకున్న చరణ్.. మలయాళ ఒరిజినల్ లో మోలీవుడ్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ పోషించిన పాత్ర కోసం మాస్ మహారాజ్ ని లాక్ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే రీమేక్ లో జాతీయ అవార్డు గ్రహీత సూరజ్ వెంజరమూడు పాత్రలో ఎవరు నటిస్తారు? అన్నదానిపై ఎలాంటి క్లారిటీ లేదు. గత సంవత్సరం విక్టరీ వెంకటేష్ తో కలిసి చెర్రీ డ్రైవింగ్ లైసెన్స్ తెలుగు రీమేక్ లో నటిస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఈ ప్రాజెక్టుపై ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లేదు. కాలక్రమంలో ఈ రీమేక్ లో పవన్ కళ్యాణ్ నటిస్తారని కూడా కథనాలొచ్చాయి. ఇప్పుడు రవితేజ- రామ్ చరణ్ కలయిక నిజమా కాదా? అన్నదానిపై అధికారిక సమాచారం వెల్లడి కావాల్సి ఉంటుంది.

# అరణ్య.. రానా నటనతో ఆశ్చర్యపరిచాడు!-వెంకీ

తన అద్భుత నటనతో రానా నన్ను ఆశ్చర్యపరిచాడని కాంప్లిమెంట్ ఇచ్చారు విక్టరీ వెంకటేష్. రానా నటించిన అరణ్య మార్చి 26 న విడుదలవుతోంది. ప్రభు సోలమన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విష్ణు విశాల్- శ్రియా పిల్గావ్కర్- జోయా హుస్సేన్ తదితరులు నటించారు. ఈ చిత్రం ప్రీ-రిలీజ్ ఈవెంట్ ఈ రోజు హైదరాబాద్ లో జరిగింది. శేఖర్ కమ్ముల- వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ మాట్లాడుతూ- "నేను లీడర్ .. బాహుబలి.. ఘాజీ వంటి చిత్రాలలో రానా నటనను చూశాను. అతను నటుడిగా నేర్చుకుంటూ ఎదుగుతున్నందుకు నేను సంతోషంగా ఉన్నాను. నిన్న రాత్రి అరణ్య సినిమా చూసినప్పుడు నాకు మాటలు పోయాయి. తన నటనతో రానా నన్ను అంతగా ఆశ్చర్యపరిచాడు. అతను తన పాత్రలో జీవించాడు. అతని హార్డ్ వర్క్ అంతా ఈ చిత్రంలో చాలా స్పష్టంగా కనిపిస్తుంది. అరణ్యలో అడవులను రక్షించాలన్న ముఖ్యమైన సందేశం ఉంది. ప్రజలు కూడా దీన్ని ఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను" అన్నారు. అరణ్య సినిమా మనం అందరం గర్వపడేలా ఉంది. ఇండియన్ స్క్రీన్పై ఓ సరికొత్త పాత్రను రానా చేశాడు. ఇలాంటి సబ్జెక్ట్ను ఎంచుకున్న రానాను అభినందిస్తున్నాను. రానా బాడీ లాంగ్వేజ్ కూడా పాత్రకు సరిపోయింది. అడవి లొకేషన్స్లో షూటింగ్ చేయడం అంత ఈజీ కాదు. ముఖ్యంగా జంతువుల హావాభావాలను కెమెరాలో షూట్ చేయడం కష్టం. కానీ దర్శకుడు ప్రభు సాల్మన్ అండ్ టీమ్ చాలా కష్టపడి తీశారు.. అని వెంకీ తెలిపారు. ఈరోస్ ఇంటర్నేషనల్ ఈ చిత్రాన్ని నిర్మించింది. శాంతను మొయిత్రా సంగీతం అందించారు. ఈ చిత్రం మార్చి 26 న తెలుగు- తమిళం- హిందీ భాషల్లో విడుదల కానుంది.



# భార్య పుట్టినరోజున స్టార్ హీరో అలా షాకిచ్చారు!

భార్య పుట్టినరోజున తనకు ఏకంగా ఫామ్ హౌస్ నే కానుకిచ్చారు ఆ స్టార్ హీరో. అంతేకాదు అదే ఫామ్ హౌస్ లో ఫ్యామిలీకి అదిరిపోయే పార్టీని ఇచ్చారు. ఇంతకీ కానుకిచ్చిన హీరో ఎవరు? అంటే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్. తన భార్య లక్ష్మీ ప్రణతి మార్చి 18న బర్త్ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా తారక్ ఖరీదైన కానుకతో స్పెల్ బౌండ్ చేశారు. హైదరాబాద్ లో ఖరీదైన ఏరియాలో ఉన్న ఈ ఫామ్ హౌస్ లో కుటుంబ సభ్యులందరికీ మరపురాని కాస్ట్ లీ పార్టీని ఇచ్చారు తారక్.

లక్ష్మీ ప్రణతి రాకతో తన లైఫ్ లో ప్రతిదీ ఆనందమయంగా మారింది. అభయ్ రామ్ - భార్గవ్ రామ్ అనే ఇద్దరు కిడ్స్ ని బహుమతిగా ఇచ్చారు ప్రణతి. ఆ ఇద్దరూ గొప్ప బహుమతులు అంటూ తారక్ ప్రతిసారీ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. అందుకే ఇప్పుడు భార్యకు ధీటైన కానుకిచ్చారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. చిత్రీకరణ పూర్తి చేసి.. త్వరలో త్రివిక్రమ్ తో సెట్స్ లో జాయిన్ కానున్నారు తారక్. కొత్త చిత్రం ఉగాది (ఏప్రిల్ 13) రోజున పూజా కార్యక్రమంతో ప్రారంభమవుతుంది. 2022 సంక్రాంతి రిలీజ్ లక్ష్యంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని సమాచారం.



# బికినీలో మలైకా కూల్ కూల్!

మలైకా అరోరా రెగ్యులర్ ఇన్ స్టా ట్రీట్ గురించి తెలిసిందే. తాజాగా మరో లేటెస్ట్ పోస్ట్ తో సమ్మర్ సీజన్ రాకను ప్రకటించారు. ఎవ్వర్ లేటెస్ట్ డబు రత్నానీ ఫోటోషూట్ ఇది. సముద్ర పరిసరాల్లో ఈత కొలనులో స్విమ్సూట్ లో మలైకా ఇచ్చిన ఆ ఫోజు అంతర్జాలంలో క్షణాల్లో వైరల్ అయ్యింది. సమ్మర్ ఈజ్ హియర్ అనే క్యాప్షన్ తో మలైకా ఈ ఫోటో ని షేర్ చేయగా అది యువతరం లోకి దూసుకెళ్లింది. మలైకా ప్రియుడు అర్జున్ అత్త మహీప్ కపూర్ వ్యాఖ్యల విభాగంలో ఈ ఫోటో ని హార్ట్ ఎమోజీలతో ఛీర్ చేయడం ఆసక్తికరం. ప్రఖ్యాత ఫోటోగ్రాఫర్ డబ్బూ రత్నాని క్యాలెండర్ షూట్ లో ఇది ఒక శాంపిల్ ఫోటో మాత్రమే. ఇంతకుముందే మలైకా జిమ్ లో కసరత్తులు చేస్తున్న వీడియోను షేర్ చేయగా...అది ఇంటర్నెట్ లో సునామీ వేగంతో వైరల్ అయ్యింది. మలైకా తన వ్యాయామశాల నుంచి యోగా సెషన్స్ నుంచి నిరంతరం వేడెక్కించే ఫోటోల్ని షేర్ చేస్తుండగా.. అవన్నీ అంతర్జాలంలో అగ్గి రాజేస్తున్నాయి. గత వారం ముంబైలోని తన సోదరి అమృత అరోరా ఇంట్లో స్నేహితురాలు కరీనా కపూర్ తో కలిసి బ్రంచ్ కు హాజరైన మలైకా.. కరీనా రెండవ కొడుకుతో కొంత సమయం స్పెండ్ చేశారు. సైఫీనా కొత్త ఇంటిని సందర్శించి అక్కడినుంచి తిరిగి వెళ్లారు. మరోవైపు అర్జున్ కపూర్ తో మలైకా అనుబంధం గురించి బాలీవుడ్ లో నిరంతరం డిబేట్ నడుస్తోంది. ఈ జంట 2019 లో తమ బంధాన్ని అధికారికంగా ధృవీకరించారు. ఆ తర్వాత ఓ ఇంటర్వ్యూలో పెళ్లికి సంబంధించి ఇప్పుడే ఎలాంటి ప్రణాళికలు లేవు అని అర్జున్ ప్రకటించిన సంగతి తెలిసినదే. తాను అర్జున్ తో ఇలానే హ్యాపీగా ఉన్నానని మలైకా వెల్లడించారు.




# డోంట్ రష్ ఛాలెంజ్.. ఆ రేంజులో కీర్తి డ్యాన్సులు..!



మహానటిగా కీర్తి సురేష్ అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరాభిమానాలు మన్ననలు అందుకుంది. నటిగా తనని తాను కెరీర్ ఆరంభమే నిరూపించుకున్న ఈ నటవారసురా లికి డ్యాన్సుల పరంగా తన పూర్తి స్థాయిని ప్రదర్శించే అవకాశం ఇప్పటివరకూ రాలేదనే చెప్పాలి. అజ్ఞాతవాసి- పందెంకోడి 2 సహా ఎన్నో కమర్షియల్ సినిమాల్లో నటించినా వాటి వల్ల కీర్తికి ఏమాత్రం ఒరిగిందేమీ లేదు. అందుకే మునుముందు తన డ్యాన్సింగ్ ట్యాలెంట్ ని చూపించేందుకు కీర్తి ప్రిపరేషన్స్ లో ఉందని తెలిసింది. ఈ భామ ప్రస్తుతం మహేష్ సరసన సర్కార్ వారి పాట చిత్రంలో నటిస్తోంది. అలాగే యూత్ ఎనర్జిటిక్ డ్యాన్సింగ్ స్టార్ నితిన్ సరసన రంగ్ దేలో నటించింది. ఈ సినిమాల్లో కొన్ని మాస్ సాంగ్స్ లో డ్యాన్సుల పరంగా సత్తా చాటేందుకు బాగానే శ్రమించిందట. మరోవైపు కీర్తి ఓ డ్యాన్స్ స్టూడియోలో తన కొలీగ్ పవన్ అలెక్స్ తో కలిసి స్టెప్పులు అదరగొట్టిన ఓ వీడియో ఇంటర్నెట్ లో మంటలు పెడుతోంది. కీర్తి సురేష్ తన సోషల్ మీడియాలో డోన్ట్ రష్ ఛాలెంజ్ పేరుతో ఈ డ్యాన్సింగ్ వీడియోని షేర్ చేయగా క్షణాల్లో లక్షలాది వీక్షణలతో దూసుకెళుతోంది. స్టెపప్- ఏబీసీడీ లాంటి డ్యాన్స్ బేస్డ్ చిత్రంలో అవకాశం వస్తే కీర్తి నటిస్తుందా? అంటే ఛాలెంజింగ్ డ్యాన్సర్ గా నిరూపించే సత్తా తనకు ఉందని నిరూపిస్తోంది. ఇక కీర్తి స్వతహాగానే క్లాసికల్ డ్యాన్సర్ కావడంతో మాస్ నంబర్స్ ని ఈజీగా క్యాచ్ చేయగలదు. కొరియోగ్రాఫర్లకు ధీటుగానూ ప్రదర్శించగలదు.

దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd. Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)

డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS చైర్మెన్
ఎస్. రామకృష్ణ మాక్స్ ప్రెసిడెంట్ 9133312134

రండీ...! త్వర పడండీ...!